

హరహర మహాదేవ.. శంభోశంకర

శివనామస్మరణతో మార్మోగిన పంచదార్ల

- ఉత్సాహంగా సాగిన ఫణిగిరి ప్రదక్షిణ
- వేలాది మంది భక్తులు హాజరు
- 24 కిలోమీటర్ల మేర సాగిన యాత్ర
- ఉమాధర్మలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

- 8లో

భక్తిశ్రద్ధలతో జ్వాలాతోరణం



కార్తీక పౌర్ణమి సందర్భంగా అనకాపల్లి పట్టణంలోని కాశీవిశ్వేశ్వర, సిద్ధిలింగేశ్వర, భోగలింగేశ్వరస్వామి ఆలయాల్లో బుధవారం రాత్రి జ్వాలాతోరణం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయాల నిర్వాహకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. -అనకాపల్లి/ ఆంధ్రజ్యోతి



భక్తుల కోలాహలంతో సాగుతున్న ఫణిగిరి ప్రదక్షిణ. (ఇన్‌సెట్‌లో) ఉమాధర్మలింగేశ్వరస్వామిని పల్లకీలో కొండదిగువకు మోసుకొస్తున్న ఎమ్మెల్యే సుందరపు, భక్తులు

ఉక్కుకు మౌలిక వసతులు

నక్కపల్లి కారిడార్ భూముల్లో ఏర్పాటు కానున్న ప్రైవేటు స్టీల్‌ప్లాంటు

చురుగ్గా సాగుతున్న రోడ్డు, నీటి సరఫరా పనులు

- డీఎల్ పురం వద్ద క్యాప్టివ్ పోర్టు నిర్మాణం
- 2029నాటికి స్టీల్‌ప్లాంట్ మొదటి దశ ఉత్పత్తి ప్రారంభం



జాతీయ రహదారి నుంచి నక్కపల్లి కారిడార్ భూములకు నిర్మిస్తున్న విశాలమైన రోడ్డు

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

కొత్త పారిశ్రామిక పాలసీ అమలులో భాగంగా కూటమి ప్రభుత్వం 'ఉక్కు' సంకల్పంతో ముందుకు వెళుతున్నది. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా నక్కపల్లి మండలంలో ప్రైవేటు స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించిన ఇండస్ట్రియల్ కారిడార్ భూముల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చకచకా జరుగుతున్నాయి. రూ.147 లక్షల కోట్ల పెట్టుబడులతో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్స్ సంయుక్తంగా ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన విషయం తెలిసిందే. రెండు దశల్లో నిర్మించే ఈ ప్లాంట్‌కు మొదటి దశ పనులకు అవసరమైన సుమారు 2,200 ఎకరాలను కేటాయించింది. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ రెండో దశకు అవసరమైన 3,800 ఎకరాల భూసేకరణ తుది దశకు చేరింది. సెప్టెంబరు 27వ తేదీన నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సభలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటును ఎవరూ వ్యతిరేకించలేదు. పర్యావరణ, అటవీ శాఖల నుంచి ఇటీవల అనుమతులు కూడా వచ్చేశాయి. స్టీల్ ప్లాంట్‌కు ముడి సరుకుల దిగుమతి, ఇక్కడి నుంచి ఉక్కు ఉత్పత్తుల ఎగుమతుల కోసం



పోలవరం కాలువ నుంచి సెజ్‌కు నీటి తరలింపునకు జరుగుతున్న పైపులైన్ పనులు

డీఎల్ పురం వద్ద రూ.రూ.11,198 కోట్లతో పోర్టు నిర్మించనున్నారు. తొలి దశలో మూడు బెర్త్‌లు నిర్మిస్తారు. స్టీల్ ప్లాంట్ తొలిదశ పనులు 2029 జనవరినాటికి పూర్తి చేసి ఉత్పత్తిని ప్రారంభించాలన్నది లక్ష్యం. దీంతో స్టీల్ ప్లాంట్‌కు అవసరమైన రహదారులు, నీరు, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులు మొదలయ్యాయి. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో మూడు నెలల నుంచి అంతర్గత రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారిపై కాగిత గ్రామం నుంచి స్టీల్ ప్లాంట్ వరకు రూ.25 కోట్ల వ్యయంతో ఐదు కిలోమీటర్ల పొడవు, 14 మీటర్ల వెడల్పుతో డబుల్ లేన్ రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయి. పోలవరం ఎడమ కాలువ నుంచి స్టీల్ ప్లాంట్‌కు నీటిని సరఫరా చేస్తారు. ఇందుకోసం భారీ పైపులైన్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. అయితే ఇక్కడ జరుగుతున్న పనులపై ఏపీఐఐసీ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. జోనల్ అధికారి కార్యాలయం అచ్యుతాపురం సెజ్‌లో ఉండడం వల్ల నక్కపల్లి సెజ్‌లో జరుగుతున్న వివిధ పనులను పరిశీలించడానికి ఎవరూ రావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

డీసీసీబీలో దందాపై

ఆప్కాబ్ ఆరా

పదోన్నతికి అన్ని అర్హతలున్నా డబ్బులు వసూలు

- మంత్రి సిఫారసు చేసిన ఉద్యోగి వద్ద కూడా...
- బ్యాంకులో అనధికార వ్యక్తి పెత్తనం
- ప్రాథమిక సహకార సంఘాల నుంచి కూడా నెలవారీ మామూళ్లు వసూళ్లకు ప్రయత్నం



విశాఖపట్నం/నర్సీపట్నం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఉద్యోగుల పదోన్నతుల వ్యవహారంలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అన్ని రకాలుగా అర్హతలున్న ఒక ఉద్యోగికి పదోన్నతి కల్పించాలని మంత్రి ఒకరు స్వయంగా ఫోన్ చేసి బ్యాంకు పాలకులకు చెప్పారు. అయితే మంత్రి సూచన పాటించామని చెబుతూనే పదోన్నతి పొందిన సదరు ఉద్యోగి నుంచి భారీగా సొమ్ములు వసూలు చేశారు. ఈ విషయం మంత్రికి తెలియడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారని తెలిసింది. అలాగే పదోన్నతి పొందిన ఒకరు అడిగినంత సొమ్ము ఇవ్వలేదని శివారు ప్రాంతంలోని బ్రాంచిలో పోస్టింగ్ ఇచ్చారనేది మరో ఆరోపణ.

కాగా వాహన కంపెనీ షోరూమ్ ప్రతినిధి ఒకరు ప్రతిరోజు బ్యాంకుకు వచ్చి కీలక వ్యక్తి చాంబర్‌లో కూర్చుని పెత్తనం చలాయిస్తున్నారనే సిబ్బంది చెబుతున్నారు. ఆయన వ్యవహారశైలిపై అభ్యంతరం వ్యక్తంచేసినా పెద్దలు పట్టించుకోవడం ... మిగతా 8వ పేజీలో

విద్యుత్ చార్జీలు తగ్గిస్తున్నాం

గత ప్రభుత్వం రకరకాల పేర్లతో వినియోగదారులపై భారం మోపింది



కింతలిలో సబ్‌స్టేషన్‌ను ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ చేతుల మీదుగా ప్రారంభింపజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్. పక్కన ఎమ్మెల్యే బండారు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, తాతయ్యబాబు

కె.కోటపాడు/ మాడుగుల రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):


- ఈ నెల నుంచే ఎఫ్‌పీపీసీఏలో యూనిట్‌కు 13 పైసలు తగ్గింపు
- లోఓల్టేజీ నివారణకు జిల్లాలో కొత్తగా పది సబ్‌స్టేషన్లు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- చౌడువాడ, కింతలిలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లు ప్రారంభం

గత వైసీపీ ప్రభుత్వం రకరకాల చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై విపరీతమైన భారం మోపిందని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత వీటిని క్రమేపీ తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం కె.కోటపాడు మండలం చౌడువాడలో రూ.3.65 కోట్లు, మాడుగుల మండలం కింతలిలో రూ.3.37 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లను ఆయన ప్రారంభించారు. చౌడువాడలో రూ.2.49 కోట్లతో సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన చేసి, రూ.3.5 కోట్లతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి మాట్లాడుతూ, వైసీపీ హయాంలో విధించిన ఎఫ్‌పీపీసీఏ (ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ ప్రైస్ అడ్జస్ట్‌మెంట్) చార్జీ (యూనిట్‌కు) 40 పైసల నుంచి 27 పైసలకు తగ్గించనున్నట్టు పేర్కొన్నారు. లోఓల్టేజీ సమస్య పరిష్కారానికి అనకాపల్లి జిల్లాలో కొత్తగా పది విద్యుత్ సబ్‌స్టేషను ఏర్పాటు చేశామని చెప్పారు. గ్రామాల్లో కూడా విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయిస్తున్నట్టు తెలిపారు. తక్కువ ఖర్చుతో దీర్ఘకాలంపాటు విద్యుత్ ఉత్పత్తి అయ్యే సోలార్ రూఫ్‌టాప్‌లను ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని, సూర్యఘర్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అధిక మొత్తంలో రాయితీ ఇస్తున్నదని మంత్రి చెప్పారు. ఎస్సీ, ఎస్టీల గృహాలకు పూర్తిగా ప్రభుత్వ ఖర్చుతో సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇటీవల ... మిగతా 8వ పేజీలో

మరో రెవెన్యూ డివిజన్

'పేట/ నక్కపల్లి కేంద్రంగా ఏర్పాటు?

- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి అనిత
- పారిశ్రామికాభివృద్ధి దృష్ట్యా నిర్ణయం
- మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో చర్చ



పాయకరావుపేట వ్యూ

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో మరో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానున్నది. ఇప్పటికే అనకాపల్లి, నర్సీపట్నం రెవెన్యూ డివిజన్‌లు ఉండగా.. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న పాయకరావుపేట నియోజకవర్గంలో మరో రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించినట్టు తెలిసింది. అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రమైన పాయకరావుపేటలోనా? లేకపోతే అన్ని మండలాల ప్రజలకు అందుబాటులో వుండేలా నక్కపల్లిలో ఏర్పాటు చేయాలా? అన్నదానిపై సందిగ్ధం నెలకొంది.

రాష్ట్రంలోని పలు జిల్లాలో కొత్త రెవెన్యూ డివిజన్‌లను ఏర్పాటు చేయాలని, అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండలాలు ఒకే జిల్లాలో వుంచాలని ప్రభుత్వం భావించింది. ఇందుకోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. బుధవారం అమరావతిలో సమావేశమైన కేబినెట్ సబ్‌కమిటీ ఇందుకు సంబంధించి పలు అంశాలపై చర్చించింది. అనకాపల్లి జిల్లా విషయానికి వచ్చేసరికి పాయకరావుపేట నియోజకవర్గం పరిధిలో కొత్త రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయాలన్న అంశం చర్చకు వచ్చింది. ప్రస్తుతం నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాలను కొత్త డివిజన్‌లోకి తీసుకురావాలన్న ప్రతిపాదనను స్థానిక ఎమ్మెల్యే, హోం మంత్రి అయిన వంగలపూడి అనిత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. కోటవురట్ల మినహా మిగిలిన మూడు మండలాలు నర్సీపట్నానికి సుదూరంలో వున్నాయి. రెవెన్యూ డివిజన్‌లో పనుల నిమిత్తం 40-60 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తున్నది. మరోవైపు పాయకరావుపేట నియోజకవర్గంలో.. ముఖ్యంగా నక్కపల్లి మండలంలో స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు కానున్నాయి. భూ సేకరణ, ఇతర అనుమతులకు సంబంధించి నర్సీపట్నం నుంచి కార్యకలాపాలు సాగించాలంటే ఒకింత ఆలస్యం అవుతుంది. అంతేకాక తుఫాన్ వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తక్షణ సహాయక చర్యలు ఆలస్యమవుతున్నాయి. ఇటువంటి సమస్యలను అధిగమించేందుకు పాయకరావుపేట లేదా నక్కపల్లి కేంద్రంగా కొత్తగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అవసరమని ప్రభుత్వం భావిస్తున్నది. సాధారణంగా ఒక రెవెన్యూ డివిజన్ పరిధిలో 5-6 లక్షల జనాభా ఉండాలి. పాయకరావుపేట నియోజకవర్గంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 4.5 లక్షల జనాభా ఉన్నారు. ఎస్.రాయవరం మండలాన్ని ఆనుకొని వున్న రాంబిల్లి మండలాన్ని కొత్త రెవెన్యూ డివిజన్‌లో కలిపే అవకాశం ఉందని అంటున్నారు. జిల్లాలో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ప్రతిపాదనపై ... మిగతా 8వ పేజీలో

అధికారుల నిర్లక్ష్యం.. రైతులకు శాపం

బార్క్ రోడ్డు కోసం దొప్పెర్లలో భూ సేకరణ

- పలు సర్వే నంబర్లలో పాక్షికంగా భూములు తీసుకున్న అధికారులు
- మొత్తం భూములన్నీ '22ఏ'లో చేర్చిన వైనం
- క్రయవిక్రయాలకు వీలుకాని పరిస్థితి
- ప్రభుత్వాలు మారినా.. పరిష్కారంకాని సమస్య



దొప్పెర్లలో ఒక సర్వే నంబరులో కంచెకు ఇటువైపు బార్క్ రోడ్డుకు తీసుకున్న భూమి, అటువైపున రైతుకు మిగిలిన భూమి

అచ్యుతాపురం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి):

సొంతంగా భూమి వున్నప్పటికీ కుటుంబ అవసరాల కోసం అమ్ముకోలేని విచిత్ర పరిస్థితిలో వున్నారు మండలంలోని దొప్పెర్ల గ్రామ రైతులు. అధికారంలో ఏ పార్టీ వున్నా.. తమ భూములకు సంబంధించిన సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదని వాపోతున్నారు. "అణుపరిశోధన కేంద్రానికి మా భూములను త్యాగం చేసినందుకా.. ఇన్ని ఇబ్బందులు పెడుతున్నారు" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి బాధిత రైతులు తెలిపిన వివరాలిలా వున్నాయి.

మండల పరిధిలో ఏర్పాటవుతున్న బాబా అణు పరిశోధన కేంద్రానికి (బార్క్) రోడ్డు నిర్మాణం కోసం దొప్పెర్ల పంచాయతీలోని సర్వే నంబర్లు 28, 31 నుంచి 34, 97, 100 నుంచి 103, 171లలో సుమారు 23 ఎకరాల జిరాయితీ భూమిని రెవెన్యూ అధికారులు 2010వ సంవత్సరంలో సేకరించారు. ఎకరాకు రూ.5.5 లక్షల చొప్పున రైతులకు పరిహారం చెల్లించారు. వాస్తవంగా ఈ సర్వే నంబర్లలో సుమారు 60 మంది రైతులకు చెందిన వంద ఎకరాల భూమి ఉంది. బార్క్ సేకరించింది 23 ఎకరాలే! కాని రెవెన్యూ అధికారులు ఆయా సర్వే నంబర్లన్నింటినీ అప్పట్లో 22ఏలో చేర్చేశారు. ఉదాహరణకు సర్వే నంబరు 28లో ఒక రైతుకు రెండు ఎకరాల భూమి వుంటే.. అందులో పది సెంట్లు మాత్రమే బార్క్ రోడ్డు కోసం సేకరించారు. కానీ ఈ సర్వే నంబరులో యావత్ భూమిని 22ఏలో చేర్చేశారు. దీంతో ఆ భూమిని సాగుచేసుకోవడానికే తప్ప కుటుంబ అవసరాల నిమిత్తం అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడింది. అయితే నష్టపరిహారం తీసుకున్న సమయంలో రైతులకు ఈ విషయం ... మిగతా 8వ పేజీలో

అందుబాటులోకి కాజ్‌వే

- విజయరామరాజుపేట వద్ద తాచేరు గెడ్డపై పూర్తయిన పనులు

నర్సీపట్నం- భీమునిపట్నం (బీఎన్) రోడ్డులో విజయరామరాజుపేట వద్ద తాచేరు గెడ్డపై కాజ్‌వేను పునరుద్ధరించారు. దీంతో బుధవారం నుంచి వాహనాల రాకపోకలను అనుమతించారు



'తుఫాన్ వారియర్స్'కు కలెక్టర్ ప్రశంసలు

- 8లో

జనవాణిలో 45 మంది అర్జీలు

» ప్రతి సమస్యకు పరిష్కారం చూపేలా కృషి
» ఎంపీడీవో కొండలరావు



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఎంపీడీవో కొండలరావు, తదితర అధికారులు

ఎలమంచిలి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి జిల్లా పరిషత్ అతిథి గృహంలో బుధవారం ఎంపీడీవో కె.ఎస్.కొండలరావు జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలువురితో స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి వారం ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ నిర్వహించేవారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో అధికారులు చేపట్టారు. సుమారు 45కి పైగా అర్జీలు అందాయి. వీటని ఆయా శాఖలకు పంపి న్యాయం జరిగేలా చూస్తామని వారి హామీ ఇచ్చారు. అధికారులు కూడా వీటిపై దృష్టి సారిస్తేనే ప్రజలు మున్ముందు మరిన్ని అర్జీలు అందజేసేందుకు ఉత్సాహం చూపుతారని గ్రహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వర్షాలకు నీట మునిగిన వరి పంటకు సస్యరక్షణ చర్యలు


రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

మునగపాక, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : తుఫాన్ ప్రభావం కారణంగా పిలక దశలో నీటి ముంపునకు గురైన వరి పంటకు ఎకరా పొలానికి ఇరవై కేజీలు చొప్పున పొటాష్, యూరియా పిచికారీ చేయాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి విజేత సూచించారు. మండల కేంద్రం మునగపాక ములబందగోడి ప్రాంతంలో బుధవారం రబీ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముంపునీటిని సాధ్యమైన మేరకు త్వరగా బయటకు పంపాలన్నారు. కోలుకున్న తరువాత కుళ్ళు తెగులు రాకుండా వాలిడామైషిన్ లేదా ట్రిబ్యుకోనజోల్ రెండు ఎం.ఎల్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. గింజ రంగు మారకుండా కార్బన్డిజం ప్లస్ మాన్కోజబ్ లేదా ప్రొపికోనజోల్ మందును పిచికారీ చేయాలన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో పొలం పరిశీలన చేశారు. మండల వ్యవయాధికారి జ్యోత్స్నకుమారి, ఏఈవో పద్మిని, వీఏఏ లలితకుమారి, రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి

ఎలమంచిలి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని ఈ ప్రాంత ప్రజలు బుధవారం అత్యంతం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా మహిళలు వేకువనే లేచి వివిధ రకాల పిండి వంటలను తయారు చేసుకుని శైవక్షేత్రాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఇళ్లలో కేదారీశ్వర నోము నోచుకున్నారు. కొత్తపేట రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు, ప్రసిద్ధి చెందిన సీతారాముల ఆలయం, త్రిమూర్తులు స్వామి ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సతకం పట్టు వద్ద ఉన్న వీరభద్ర స్వామి ఆలయంలో భద్రకాళీ సమేత వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి ఆలయాల వద్ద ఏర్పాటైన జ్వాలాతోరణం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. పెద్ద సంఖ్యలో మహిళలు విచ్చేసి దర్శించుకున్నారు.

చీమలాపల్లిలో అయ్యప్ప అంబలం పూజ


అయ్యప్పస్వామి అంబలం పూజ జరుగుతున్న దృశ్యం

అచ్యుతాపురం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : చీమలాపల్లిలో మంగళవారం రాత్రి అయ్యప్పస్వామి అంబలం పూజను ఘనంగా నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన గుర్రాల రాంబాబు ఏర్పాటు చేసిన ఈ పూజా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాల ధరించి భక్తులు తరలి వచ్చి చక్కని పాటలతో భజనలు చేశారు. వినాయకుడు, సుబ్రమ్మణ్యస్వామి, గౌరీ పరమేశ్వరులు, లక్ష్మీదేవితో పాటు అయ్యప్ప స్వామికి విశేష పూజలు జరిపారు

యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

మునగపాక, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) మునగపాక మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా రేబాక రవికుమార్, బండారు శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం ఫెడరేషన్ మండల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. గౌర వాధ్యక్షురాలిగా టి.అలివేలు, సహాధ్యక్షులుగా పీల ఆశ, దాడి వెంకటరామఅప్పారావు, కోశాధికారిగా చిం తాడ వెంకటరమణ తదితరులను ఏక గ్రీవంగా ఎన్నికున్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మి ఎన్నికలు అధికారిగా వ్యవహరించారు.

నేటి నుంచి కొత్తూరులో గుమ్మడి పేరంటాల ఉత్సవం

రాంబిల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొత్తూరులో గుమ్మడి పేరంటాల ఉత్సవం గురువారం ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. రెండురోజుల పాటు ఈ వేడుక జరగనుంది. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కుటుంబంతో సహా విచ్చేసి వేడుకలను ప్రారంభించనున్నారు. ఇప్పటికే వీధులన్నీ విద్యుదీపాలంకణతో ధగధగలాడుతున్నాయి. వేకువజామున అర్చకులు పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో భాస్కర్ ప్రతిభ



అచ్యుతాపురం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల నాలుగున కొవ్వూరులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థి కుషన్ భాస్కర్ ద్వితీయ బహుమతి సాధించాడని అచ్యుత విద్యా సంస్థల కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు బుధవారం తెలిపారు. సీఈసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న బాలుడు అద్భుతంగా ఆడి విద్యాలయానికి మంచి పేరుప్రఖ్యాతులు తెచ్చాడని ప్రశంసించారు.

మూలపేటలో సిమెంట్ కుండీల ఏర్పాటు


మూలపేటలో సిమెంట్ కుండీలను ఏర్పాటు చేసిన పాలకవర్గం

మునగపాక, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా పంచాయతీ పాలకవర్గం సిమెంట్ కుండీలను ఏర్పాటు చేసింది. మండలంలోని మూలపేట గ్రామ పంచాయతీ పాలకవర్గం బుధవారం ప్రధాన కూడలిలో వాటిని అందుబాటులో ఉంచింది. ఈ సందర్భంగా సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు మాట్లాడుతూ చాలా మంది చెత్తను రోడ్లపై ఇష్టారాజ్యంగా పారబోస్తుండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఇది గుర్తి ఈ కార్యక్రమాన్ని చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొల్లేటి దేవి, పలువురు వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణలో భక్తులకు సేవ


ఉప్పవరంలో కమలాలు, బత్తాయిలు అందజేస్తున్న పెద్దలు

అచ్యుతాపురం రూరల్ : రాంబిల్లి మండలం పంచదార్లలోని ఉమా ధర్మలింగేశ్వరస్వామి గిరి ప్రదక్షిణకు మండలం నలుమూలల నుంచి భారీగా భక్తులు తరలి వెళ్లారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆ వేడుకను ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా మల్లవరం, ఉప్పవరం, యర్రవరం, కొండకర్ల, చోడపల్లి, అచ్యుతాపురం, వెదురువాడ గ్రామాల ప్రజలు దారి పొడుగునా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. టాయిలెట్సు వంటివి ఏర్పాటు చేశారు. మల్లవరం గ్రామంలో సర్పంచ్ పిన్నమరాజు వాసు, రాజీ దంపతుల ఆధ్వర్యంలో పులిహోర, స్నాక్స్, మంచినీరు ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ కండిపల్లి శ్రీనివాసరావు, అంబిక దంపతులు టీ, మజ్జిగ, మంచినీటిని ఏర్పాటు చేశారు. ఉప్పవరంలో మాజీ సర్పంచ్ చిన్ని శ్రీనివాసరావు చేతుల మీదుగా కమలాలు, బత్తాయి పండ్లు, బిస్కట్లు, టాటా గ్లూకోజ్‌లను భక్తులకు పంచిపెట్టారు. అలాగే చోడపల్లిలో గ్రామ సర్పంచ్ దంపతులు గండిబోయిన వెంకట్, భాను, టీడీపీ నాయకులు కూనిశెట్టి రమణ, అచ్యుతాపురం వ్యాపారస్తులు కొణతాల అప్పారావు, గెంజి వెంకట సత్యనారాయణ, వెంకి, శివరాం, రాంబాబు, సీఐటీయూ నాయకుడు కూండ్రపు సోమునాయుడుల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, మజ్జిగ వంటివి అందజేశారు.


చోడపల్లిలో పులిహోర, మజ్జిగ పంపిణీ

గుడివాడలో నేత్ర వైద్య శిబిరం


రోగులకు నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యుడు

ఎస్.రాయవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడివాడ గ్రామంలో బుధవారం టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ నల్లపరాజు వెంకటరాజు ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. హెల్ప్ ఫుల్ హ్యాండ్స్ సామాజిక వారధి స్వచ్ఛంద సేవా సంస్థతో పాటు శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి స్థానికులతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన 90 మంది హాజరయ్యారు. వీరికి కంటి పరీక్షలు చేసిన అనంతరం 35 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత పినపాత్రుని గణేశ్, బొట్ట వరహాలు, రమణ, స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ఎ.రమణ, శంకర్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

శివ సన్నిధిలో పున్నమి కాంతులు

ఘనంగా కార్తీక పౌర్ణమి
కిటకిటలాడిన శివాలయాలు


రాజుగారిబీడు శివాలయంలో జ్వాలా తోరణం ప్రదర్శన

పాయకరావుపేట/పాయకరావుపేట రూరల్/నక్కపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పవిత్ర కార్తీక పౌర్ణమి కాంతులతో శివాలయాలు మెరసిపోయాయి. పాయకరావుపేట నియోజకవర్గ కేంద్రంతో పాటు నక్కపల్లి, మండలంలోని శివాలయాలు బుధవారం కిటకిటలాడాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ భక్తులు ఆలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. నక్కపల్లి ఉపమాక శివాలయంలో క్యూలైన్లు నిండిపోయాయి. పీఏసీఎస్ చైర్‌పర్సన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఉపవాస దీక్షలు చేపట్టిన మహిళా భక్తులు ఉసిరి, బిల్వ వృక్షాలు, ధ్వజస్తంభాల వద్ద పుణ్యదీపాలు వెలిగించారు. అలాగే పాయకరావుపేట మండలంలోని ఎల్టీ కాలనీ, రాజుగారిబీడు, బృందావనం, తాండవ నది అవతల ప్రాంతాల్లో ఉన్న శివాలయాలకు తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. శివాలయాల్లో దీపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజుగారిబీడులోని లక్ష్మీగణపతి శివాలయం, బృందావనం సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద జ్వాలా తోరణం వెలిగించి భక్తులు ప్రదక్షిణం చేశారు. అలాగే కాంగ్రెస్ నాయకుడు జగతా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెద్దిపాలెం కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయం సమీపంలోని హృదయగిరిపై కార్తీక జ్యోతిని వెలిగించారు. కొన్ని సంవత్సరాలుగా కొండపై జ్యోతిని వెలిగించడం ఆనవాయితీగా వస్తున్నట్టు ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జ్యోతిని దర్శించుకున్నారు.


నక్కపల్లి: ఉపమాక శివాలయంలో భక్తుల రద్దీ

గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

ఎస్.రాయవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు శుక్రవారం అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ అనకాపల్లి ఈఈ రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. బసవపాడు, ఉప్పరాపల్లి, వెంకటాపురం, లింగరాజుపాలెం, జేవీ పాలెం, సర్వసిద్ధి, కర్రివానిపాలెం గ్రామాలతో పాటు సైతారుపేట, వాకపాడు ఆక్వా చెరువుల ప్రాంతాల్లో ఉదయం 9 మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. విద్యుత్ లైన్లపై ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనుల్లో భాగంగా సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

పాయకరావుపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.అప్పలరాజు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో ఏపీ బెస్త కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్‌ను కలిసి మత్స్యకారుల సమస్యలు వివరించినట్టు చెప్పారు. తీర ప్రాంతంలో రసాయన పరిశ్రమల్లోని వ్యర్థాలను సముద్రంలో విడిచిపెడుతుండడం వల్ల మత్స్య సంపద తగ్గుతుందని, దీంతో మత్స్యకారులు జీవనోపాధి కోల్పోవడంతో పాటు ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపామన్నారు. అంతకుముందు మోసా అప్పలరాజు ఆధ్వర్యంలో జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బెస్త కార్పొరేషన్ పాలవర్గాన్ని సత్కరించారు. కార్యక్రమంలో నాఫ్ రాష్ట్ర అడ్వయిజర్ గొల్ల ఏకాక్షరి, వర్కింగ్ సెక్రటరీ వెంకటేశ్ పాల్గొన్నారు.

నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయండి

ఎస్.రాయవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని డిప్యూటీ ఎంపీడీవో బంగారు సత్యనారాయణ ఆదేశించారు. సైతారుపేట, వేమగిరి, సర్వసిద్ధి, జేవీ పాలెం, పేటసూదిపురం గ్రామాల్లో పారిశుధ్య, తాగునీటి సరఫరా పనులను బుధవారం పర్యవేక్షించారు. ఇందులో భాగంగా సైతారుపేటలోని తాగునీటి ట్యాంకు క్లోరినేషన్ పరిశీలించాక కార్యదర్శులతో మాట్లాడారు. క్లోరినేషన్ తరువాతే తాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. అనంతరం పలు గ్రామాల్లో గల సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి, వాటిని మరింత మెరుగ్గా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వసంతకుమారి, కృష్ణ, జోషి, గిరిబాబు, రామలక్ష్మి పాల్గొన్నారు.

ముందు జాగ్రత్తలతో చీడపీడల నివారణ

నక్కపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): వరి సాగులో ముందస్తు యాజమాన్య చర్యల ద్వారా చీడపీడలను నివారించవచ్చునని సస్యరక్షణ శాస్త్రవేత్త బి.నాగేంద్ర ప్రసాద్ సూచించారు. మండలంలోని డొంకాడ, గొడిచెర్ల గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై రైతులకు శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖాధికారులు అవగాహన కల్పించారు. సూక్ష్మ పోషకాల యాజమాన్యం గురించి శాస్త్రవేత్త నాగేంద్రప్రసాద్ వివరించారు. ఏవో ఉమాప్రసాద్ జింకులోపం లేకుండా ఎటువంటి చర్యలు చేపట్టాలో తెలియజేశారు. తుఫాన్ ప్రభావం వల్ల కొన్ని చోట్ల ఆకుముడత పురుగు, కాండం తొలుచు పురుగును గుర్తిస్తే చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రశాంతి పాల్గొన్నారు.

సర్వసిద్ధి శివాలయ అర్చకుడి తీరుపై భక్తుల ఆగ్రహం

» ఉదయం 6 గంటలైనా తెరవని ఆలయం గేటు
» అర్చకుడిని నిలదీసిన భక్తులు.. దేవదాయ శాఖ ఈవోకు ఫిర్యాదు


గ్రామస్థులను విచారిస్తున్న దేవదాయ శాఖ ఈవో సాంబశివరావు

ఎస్.రాయవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సర్వసిద్ధి గ్రామంలో శివాలయ అర్చకుడి తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం కార్తీక పౌర్ణమి కావడంతో తెల్లవారుజాము నుంచే శివాలయానికి తరలివచ్చిన భక్తులు, ఉదయం 6 గంటలు గడిచినా అర్చకుడు వీరభద్రశర్మ ఆలయ గేట్లు తెరవకపోవడంతో అసహనంతో వెనుదిరిగారు. అలాగే శివాలయంలోనే పీఠం పెట్టుకుని పూజలు చేస్తున్న అయ్యప్ప స్వాములు ఆలయ గేటు తెరిచి ఉండకపోవడంపై అర్చకుడు వీరభద్రశర్మను ప్రశ్నించారు. కొన్ని నెలలుగా తనకు జీతం ఇవ్వలేదని, అందుకే గేటు తెరవలేదని అర్చకుడు బదులిచ్చాడు. జీతం ఇవ్వకపోతే సంబంధిత అధికారులను అడగాలని, శివాలయం గేటు తెరవకుండా పీఠం పెట్టుకున్న భక్తులకు ఇబ్బంది కలిగించడం ఏమిటని అర్చకుడ్ని ప్రశ్నించారు. అయినప్పటికీ అర్చకుడు ఆలయ గేటు తెరవకపోవడంతో టీడీపీ నాయకులు పి.సతీశ్, జి.గోవిందరావుకు స్థానికులు తెలిపారు. దేవదాయ శాఖ ఈవో సాంబశివరావుకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఈవో గ్రామానికి వచ్చి విచారణ చేపట్టి అర్చకుడికి మెమో జారీ చేసినట్టు టీడీపీ నేత సతీశ్ తెలిపారు.

తోడపెద్దుకు భక్తిశ్రద్ధలతో తొలి పూజ


తోడపెద్దును ఊరేగింపుగా తీసుకువస్తున్న భక్తులు

నక్కపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతంపాలెం గ్రామంలో బుధవారం తోడపెద్దుకు భక్తిశ్రద్ధలతో తొలి పూజ చేశారు. రేబాక మాజీ సర్పంచ్ జి.శ్రీహరి రాజు నివాసం నుంచి సీతంపాలెం గ్రామస్థులు నూతన తోడపెద్దును ఊరేగింపుగా తీసుకొచ్చారు. సింహాద్రి అప్పన్నగా తోడపెద్దును భావించి బొట్టుపెట్టిన అనంతరం ఆనాయితీ ప్రకారం పూజలు చేసి హారతులిచ్చారు. అనంతరం గ్రామంలో తప్పెటగుళ్ల ప్రదర్శనతో ఊరేగింపు జరిపారు.

రాష్ట్ర స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలకు గుంటపల్లి విద్యార్థిని ఎంపిక

పాయకరావుపేట రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలకు గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని ద్రాక్షవరపు రాణి ఎంపికైనట్టు హెచ్‌ఎం జి.రామారావు తెలిపారు. ఈ నెల 4న కె.కోటపాడు మండలంలోని పాతవలస ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో రాణి ప్రతిభ కనబర్చి, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు.

నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలకు జ్యోతిప్రకాశ్

నక్కపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పి.జ్యోతిప్రకాశ్ నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి బుధవారం తెలిపారు. ఈ మేరకు ప్రకాశ్‌ను అనకాపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి వినోద్‌బాబును అభినందించారన్నారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో జరగనున్న మాక్ అసెంబ్లీకి జ్యోతి ప్రకాశ్ హాజరవుతాడని ఆమె చెప్పారు.

పోలవరం కాలువ పనులతో నష్టం లేదు..


దుర్గానగర్‌లో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

పాయకరావుపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులో చేపడుతున్న పోలవరం ఎడమ కాలువ నిర్మాణ పనులతో ప్రజలకు ఎటువంటి నష్టం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని టీడీపీ మండల అధ్యక్షుడు చించెలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు తెలిపారు. పట్టణంలోని దుర్గానగర్‌లో రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్ అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ శివారులో జరుగుతున్న పోలవరం కాలువ నిర్మాణ పనుల్లో బాంబ్ బ్లాస్టింగ్ వల్ల సమీప నివాస ప్రాంతాల్లోని ఇళ్లకు ఎటువంటి నష్టం జరగకుండా హోం మంత్రి అనిత చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందవద్దని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, పి.శ్రీను, గొర్రెల రాజబాబు, బొంది కాశీవిశ్వనాథం, ఎం.నారాయణరావు, పి.విలియంకేరీ, వి.అప్పారావు, జి.నాగు తదితరులు పాల్గొన్నారు.

ఎటుచూసినా దేదీప్యమానం

▸▸ భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుక ▸▸ ప్రతి ఇంట్లో నోములు ▸▸ శైవక్షేత్రాల్లో విశేష పూజలు ▸▸ నేత్రపర్వంగా హేమగిరి సత్యనారాయణస్వామి గిరి ప్రదక్షిణ



కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో అభిషేకం చేస్తున్న అర్చకులు



ఆలయంలో ధ్వజస్తంభం వద్ద దీపారాధన చేస్తున్న మహిళలు

అనకాపల్లి టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కార్తీక పౌర్ణమిని ప్రజలంతా బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి పట్టణంలోని కాశీవిశ్వేశ్వర, సిద్ధిలింగేశ్వర, భోగలింగేశ్వర, ఉమా రామలింగేశ్వర, మార్కెట్ వద్ద గల శివాలయాలు భక్తులతో కళకళలాడాయి. అర్చకులు స్వామివారికి వేకువజాము నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాత్రి మహిళలు ధ్వజస్తంభాల వద్ద దీపారాధన జరిపారు. భోగలింగేశ్వరస్వామి ఆలయంలోని సర్వకామదాంబ అమ్మవారిని గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర దంపతులు దర్శించుకున్నారు. ఆలయ మాజీ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ వారికి చిత్రపటం అందజేశారు. ఈ వేడుకల్లో భాగంగా అమ్మవారిని పువ్వులు, బంగారం ఆభరణాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. ఆలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సబ్బవరం : మండలంలోని శైవక్షేత్రాలు బుధవారం భక్తులో కిటకిటలాడాయి. సబ్బవరం, గొర్లివానిపాలెంలలోని ఉమారామలింగేశ్వ ఆలయాలు, దేవీపురం దక్షవటిలో, పెదయాతపాలెం గౌరీపరమేశ్వరుల సహిత ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయం ప్రాంగణంలో రుద్రాభిషేకాలు, విశేష హారతి, జ్వాలాతోరణం నిర్వహించారు. అనంతరం 20 లక్షల మహాదీపారాధన కన్నుపండువుగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో గురుపత్ని అన్నపూర్ణమ్మ, కందర్ప ప్రభాకర్, రమా, శరగడం శంకరరావు, ఆడారి నాగరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



సత్యనారాయణస్వామి గిరి ప్రదక్షిణకు తరలివచ్చిన భక్తులు

కొత్తూరు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని అనకాపల్లి మండలంలోని సత్యనారాయణపురంలో బుధవారం గిరిప్రదక్షిణ నేత్రపర్వంగా సాగింది. ఇక్కడి హేమగిరి సత్యనారాయణస్వామి దేవస్థానానికి రెండు వందల ఏళ్ల చరిత్ర ఉంది. సత్యనారాయణస్వామి గిరిప్రదక్షిణకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. డీఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న సత్యనారాయణస్వామి ఆలయ ముఖ ద్వారం నుంచి తొలుత గిరిప్రదక్షిణ ప్రారంభమైంది. అనంతరం కొండ చుట్టూ ఉన్న ప్రధాన రహదారి వైభవంగా జరిగింది. ఇకపై ప్రతి ఏటా మరింత ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని ఆలయ చైర్మన్ అప్పి కొండ గణేష్ తెలిపారు. ముందుగా ఆయన గిరిప్రదక్షిణను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. సత్యనారాయణపురం హేమగిరి సత్యనారాయణ స్వామిని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆయనకు ఆలయ చైర్మన్ గణేష్, పాలక మండలి సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గిరి ప్రదక్షినకు ఎటువంటి ఏర్పాట్లు చేపట్టారో అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఏడాదికి ఏలేరు కాలువ మీదుగా రహదారిని సిద్ధం చేసి హేమగిరి కొండకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆలయ ఈవో సత్యనారాయణమూర్తి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కొణతాల

ప్రకృతి వ్యవసాయ వనరుల ఉత్పత్తి కేంద్రం ప్రారంభం



బవులవాడలో ప్రకృతి వ్యవసాయ వనరుల ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

తుమ్మపాల, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలం బవులవాడలో ప్రకృతి వ్యవసాయ వనరుల ఉత్పత్తి కేంద్రం బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ సిరసపల్లి అప్పలరాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన పంటలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు వినియోగించడం ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని వివరించారు. గ్రామ నాయకులు మజ్జి అర్జునరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌సీడీ ఎస్తేరురాణి

పరవాడ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎన్‌సీడీ, ఆర్‌బీఎస్‌కే జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఎస్తేరురాణి అన్నారు. ఇక్కడి పీహెచ్‌సీని బుధవారం సందర్శించి ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలతో సమావేశమయ్యారు. మాతాశిశు సంరక్షణలో భాగంగా గర్భిణులకు సకాలంలో వైద్యసేవలందించాలన్నారు. అలాగే మెరుగైన వైద్యానికి పెద్దాస్పత్రులకు తరలించాలని సూచించారు. క్యాన్సర్ స్క్రీనింగ్‌ను ఇంటింటికీ వెళ్లి చేయాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ జయశ్రీ కర్మిషా, సీహెచ్‌వో ఎంఎంఎస్ సాయిరాం, హెల్త్ సూపర్‌వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత : జడ్సీ చక్రవర్తి



తుప్పల తొలగింపును పరిశీలిస్తున్న జడ్సీ

అనకాపల్లి టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యతని జీవీఎంసీ జోనల్ కమిషనర్ కె.చక్రవర్తి అన్నారు. అనకాపల్లిలో బుధవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. నిదానందొడ్డి, నూకాంబిక ఆలయ మార్గాల్లో ఎక్కడికక్కడ చెత్తా చెదారం ఉండకుండా దగ్గరుండి శుభ్రం చేయించారు. కాలువల్లో పూడుకపోయిన మట్టిని తొలగించి నీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ విభాగం సిబ్బందికి సూచనలు చేశారు.

డ్వాక్రా మహిళల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న జోగినాయుడు

అనకాపల్లి టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : డ్వాక్రా మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్టు టీడీపీ 80వ వార్డు ఇన్‌చార్జి బీఎస్‌ఎంకే జోగినాయుడు తెలిపారు. వార్డులోని అంబేడ్కర్‌నగర్‌లో బుధవారం డ్వాక్రా మహిళలతో కూటమి నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా మహిళల అభివృద్ధి, సంక్షేమం గురించి దృష్టి సారించిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఆయన హయాంలోనే డ్వాక్రా సంఘాలు వెలిశాయన్నారు. ఈ సమావేశంలో సత్యనారాయణస్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేడ మురళీ, కర్రి మల్లేశ్వరరావు, గోవాడ రాజు, దూలం రాంప్రసాద్, మర్రా జోగారావు, బుద్ద మహాలక్ష్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జర్నలిస్టు ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం



కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన ఎస్పీ తుహిన్‌సిన్హా

అనకాపల్లి కలెక్టరేట్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఇక్కడి కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి మొక్కలు నాటారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తుహిన్‌సిన్హా మొక్కలు నాటి జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు భీమరశెట్టి వెంకటేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చాంద్ బాషా, యూనియన్ నాయకులు బి.కొండలరావు, కోరిబిల్లి గణేష్, ఎం.గంగాధర్, పి.రామారావు, వై.నాగు, సురేష్, నటరాజ్, కుమార్, జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మంత్రి దృష్టికి వ్యవసాయ కనెక్షన్ల సమస్య

▸▸ వినతి పత్రాన్ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే 'పీలా'



మంత్రికి సమస్యను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

అనకాపల్లి టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సమస్యను పరిష్కరించాలని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాసెక్షన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ కోరారు. ఈ మేరకు బుధవారం అనకాపల్లి విచ్చేసిన ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైతుల విద్యుత్ సమస్యలను పలుమార్లు వారి దృష్టికి స్వయంగా తీసుకువెళ్లినా ఫలితం లేకపోయిందని వాపోయారు. గతంలో అనకాపల్లి, కశింకోట మండలాలు ఆర్‌ఈసీఎస్ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యకలాపాలు చక్కగా జరిగేవని వివరించారు. అయితే వైసీపీ పాలనలో జరిగిన అవినీతి అక్రమాల వల్ల ఆర్‌ఈసీఎస్‌ను ఈపీడీసీఎల్‌లో విలీనం చేశారన్నారు. దీంతో అప్పటి నుంచి గ్రామాల్లో ఈపీడీసీఎల్ సిబ్బంది తమ ఆధీనంలో కార్యకలాపాలు నిర్వహిస్తూ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విషయంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మంత్రికి వివరించారు. దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రిని పీలా కోరారు. ఇదిలావుంటే, అనకాపల్లిలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

'టెన్త్ పరీక్షా కేంద్రాల్లో పూర్తిస్థాయిలో వసతులు'



లంకెలపాలెం పాఠశాలలో ఉపాధ్యాయులకుతో శ్రీధర్‌రెడ్డి

లంకెలపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : వచ్చే ఏడాది మార్చి నెలలో నిర్వహించనున్న పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించనున్నామని జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ ఎ.శ్రీధర్‌రెడ్డి తెలిపారు. పదో తరగతి పరీక్షా కేంద్రాలుగా ఎంపికైన లంకెలపాలెం, పెదముషిడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది పరీక్షలు మంచి వాతారణంలో జరిపించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు చెప్పారు. ఇందులో భాగంగా అన్ని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయనున్నామన్నారు. గదులు, ఎలక్ట్రిసిటీ, కాంపౌండ్ వాల్, తాగునీరు, మరుగుదొడ్లు, ఇంటర్నెట్ వసతి ఏవిధంగా ఉన్నాయో తనిఖీలు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు రౌతు నాగేశ్వరరావు, కృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో పార్టీని బలోపేతం చేద్దాం

▸▸ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పట్టాభి ప్రసాద్



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

సబ్బవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో బీజేపీని కలిసికట్టుగా బలోపేతం చేద్దామని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పట్టాభి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఇక్కడి కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు గొంప నరసింగరావు అధ్యక్షతన బుధవారం ఏర్పాటైన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పార్టీ శ్రేణులంతా గురువారం నుంచి గ్రామాల్లో పర్యటించి స్వదేశీ వస్తు వినియోగం గురించి ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. ఇది ప్రధాని నరేంద్రమోదీ నినాదంగా పేర్కొన్నారు. అనంతరం ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రెడ్డి రామునాయుడు, స్వామిచక్రవర్తి, పెచ్చెట్టి అప్పారావు, దేముడుబాబు, శ్రీను, రామునాయుడు, స్మామాట్‌కుమార్, అప్పారావు, మోహన్, ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తమా రోగులు జాగ్రత్తలు పాటించాలి'



అనకాపల్లి టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఆస్తమా రోగులు జాగ్రత్తలు పాటించాలని ఎన్టీఆర్ వైద్యాలయం అభివృద్ధి కమిటీ సభ్యుడు డాక్టర్ డీడీ నాయుడు సూచించారు. బుధవారం ఎన్టీఆర్ వైద్యాలయంలో ఉన్న రోగులను ఆయన పరిశీలించారు. ముఖ్యంగా ఆస్తమాతో బాధపడుతున్న వారు ఎక్కువ మంది వైద్యాలయంలో చేరుతున్న సందర్భంగా ఆయన వారిని పరీక్షించి తగు సూచనలు చేశారు. చల్లగాలిలో తిరగరాదని, దుమ్ము, ధూళి తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అతి చల్లని నీరు తాగరాదని, అగరబత్తిలకు దూరంగా ఉండాలని, ఏసీలో ఎక్కువ సమయం గడపరాదని, మాస్కు పెట్టుకోవడం మంచిదని ఆయన సూచించారు

జాతీయ స్థాయి పోటీల్లో రమేష్‌బాబుకు పతకం



గోల్డుమెడల్ సాధించిన రమేష్‌బాబు

సబ్బవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న తమర్ల రమేష్‌బాబు ఆస్మా కప్ తొమ్మిదవ జాతీయ ఓపెన్ కుంగ్-ఫూ, కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో సబ్ జూనియర్ అండర్-16లో ప్రతిభ చూపి గోల్డెమెడల్ సాధించాడు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ పి.శిరీషారాణి బుధవారం రమేష్‌బాబును అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నార

జగనన్న కాలనీలో సమస్యల తిష్ట

- కానరాని వీధి రోడ్లు, కాలువలు

ఇళ్ల మధ్యే మురుగుతో తీవ్ర ఇబ్బందులు



పరవాడ కొత్తకాలనీ సమీపంలో గల జగనన్న కాలనీ



ఇళ్ల మధ్యే దర్శనమిస్తోన్న మురుగు

పరవాడ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం పరవాడ కొత్తకాలనీకి సమీపంలో ఉన్న జగనన్న కాలనీలో సమస్యలు తిష్ట వేశాయి. కాలనీ ఏర్పాటై రెండున్నరేళ్లు గడుస్తున్నా నేటికీ ఇక్కడ పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించలేదు. సుమారు ఎనభై కుటుంబాలకు పైగా ఇక్కడ నివాసం ఉంటున్నాయి. వసతులను సమకూర్చడంలో గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ఈ కారణంగా కాలనీవాసులు అవస్థలు నడుమ కాలం వెళ్లదీస్తున్నారు. ముఖ్యంగా రోడ్లు ఏర్పాటు చేయకపోవడంతో పాటు కాలువల నిర్మాణం కూడా చేపట్టలేదు. ఈ కారణంగా వాడుక నీరంతా ఇళ్ల మధ్యే ఉండి పోతుంది. రోజుల తరబడి నీరు నిల్వ ఉండటం వలన భరించలేని దుర్వాసన వెదజల్లుతోందని కాలనీ ప్రజలు చెబుతున్నారు. దీనివల్ల ఈగలు, దోమలు వృద్ధి చెంది రాత్రులు కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. అలాగే వీటి కారణంగా పలువురు జ్వరాల బారిన పడుతున్నారు. వీధి రోడ్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల రాళ్ల పైనుంచి నడవలేని పరిస్థితి దాపరించింది. దీంతో వృద్ధులు, చిన్న పిల్లలు మరింత అవస్థలు పడాల్సి వస్తోంది. వీధి రోడ్ల నిర్మాణంతో పాటు మురుగునీటి కాలువలను ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కాలనీ అంతటా ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో విష పురుగుల సంచారం అధికమైంది. చీకటిపడితే ఇళ్ల నుంచి బయటకు రావాలంటే కాలనీ వాసులు హడలిపోతున్నారు. కూటమి ప్రభుత్వమైనా స్పందించి కాలనీలో వీధి రోడ్ల నిర్మాణంతో పాటు కాలువలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

నేడు వెన్నెలపాలెంలో మరిడిమాంబ పండుగ



పరవాడ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : వెన్నెలపాలెం ప్రజల ఆరాధ్య దేవత మరిడిమాంబ పండుగ గురువారం జరగనుంది. ఇందుకు సంబంధించి కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. ఆలయం నుంచి ప్రధాన రహదారి వరకు విద్యుద్దీపాలంకరణ చేపట్టారు. వేకువజాము ఐదు గంటల నుంచి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పరవాడడీఎస్పీ విష్ణుస్వరూప్ పర్యవేక్షణలో సీఐ మల్లికార్జునరావు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.


ఏఎస్‌పేట జడ్పీ పాఠశాల విద్యార్థికి అరుదైన అవకాశం



మణికంఠ సత్కార సభలో ఉపాధ్యాయులు

కశింకోట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా ఈ నెల 26న అమరావతిలో జరగనున్న అసెంబ్లీకి వెళ్లే అవకాశాన్ని ఏఎస్ పేట జిల్లా పరిషత్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థి కె.ఎస్.ఎస్. మణికంఠ దక్కించుకున్నాడు. మంగళవారం అనకాపల్లి జీవీఎంసీ పాఠశాలలో నియోజకవర్గ స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో రెండు మండలాల విద్యార్థులు పోటీ పడగా మణికంఠ ప్రథమ స్థానంలో నిలిచినట్టు ప్రధానోపాధ్యాయుడు ఎల్.శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థితో పాటు అతనికి గైడ్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయుడు చంద్రరావును అభినందించారు.

రాంకీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

పరవాడ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్, విశాఖ ఐ హాస్పటల్ సంయుక్తంగా బుధవారం రాంకీ ఫౌండేషన్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ట్రక్కు డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 101 మంది డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 23 మందికి కంటి అద్దాలు అవసరం కాగా ఎనిమిది మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సుమితి, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ శ్రీకాంత్, విశాఖ ఐ హాస్పటల్ ప్రోగ్రాం మేనేజర్ సాయికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

'డీసీసీబీలో అక్రమాలపై విచారణ జరపండి'

విశాఖపట్నం, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జరుగుతున్న అక్రమాలు, ఉద్యోగుల పదోన్నతుల్లో సొమ్ము వసూళ్లపై సీఐడీ, విజిలెన్స్ విభాగాలతో విచారణ చేయించాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కోరారు. ఈ మేరకు బుధవారం విజయవాడలోని ఆప్కాబ్ కార్యాలయానికి వెళ్లి ఎండీ, ఇతర అధికారులకు ఫిర్యాదు చేశారు.

డీసీసీబీ నాన్ ఆఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జిగా ఉన్న కోన తాతారావు బాధ్యతలు స్వీకరించిన తరువాత అక్రమాలు జరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఉద్యోగుల పదోన్నతుల్లో పర్సన్ ఇన్‌చార్జి బృందం రూ.కోటి వసూలు చేశారని, దీనిపై పత్రికల్లో కథనాలు వచ్చాయన్నారు. పర్సన్ ఇన్‌చార్జి కుమారుడి బావమరిది వసూళ్లకు పాల్పడ్డారన్నారు.

వర్షాలకు నీట మునిగిన
వరి పంటకు సస్యరక్షణ చర్యలు



రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

మునగపాక, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : తుఫాన్ ప్రభావం కారణంగా పిలక దశలో నీటి ముంపునకు గురైన వరి పంటకు ఎకరా పొలానికి ఇరవై కేజీలు చొప్పున పొటాష్, యూరియా పిచికారీ చేయాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి విజేత సూచించారు. మండల కేంద్రం మునగపాక ములబందగోడి ప్రాంతంలో బుధవారం రబీ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముంపునీటిని సాధ్యమైన మేరకు త్వరగా బయటకు పంపాలన్నారు. కోలుకున్న తరువాత కుళ్ళు తెగులు రాకుండా వాలిడామైషిన్ లేదా ట్రిబ్యుకోనజోల్ రెండు ఎం.ఎల్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. గింజ రంగు మారకుండా కార్బన్డిజం ప్లస్ మాన్కోజబ్ లేదా ప్రొఫికోనజోల్ మందును పిచికారీ చేయాలన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో పొలం పరిశీలన చేశారు. మండల వ్యవయాధికారి జ్యోత్స్నకుమారి, ఏఈవో పద్మిని, వీఏఏ లలితకుమారి, రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి

ఎలమంచిలి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని ఈ ప్రాంత ప్రజలు బుధవారం అత్యంతం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా మహిళలు వేకువనే లేచి వివిధ రకాల పిండి వంటలను తయారు చేసుకుని శైవక్షేత్రాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఇళ్లలో కేదారీశ్వర నోము నోచుకున్నారు. కొత్తపేట రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు, ప్రసిద్ధి చెందిన సీతారాముల ఆలయం, త్రిమూర్తులు స్వామి ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సతకం పట్టు వద్ద ఉన్న వీరభద్ర స్వామి ఆలయంలో భద్రకాళీ సమేత వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి ఆలయాల వద్ద ఏర్పాటైన జ్వాలాతోరణం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. పెద్ద సంఖ్యలో మహిళలు విచ్చేసి దర్శించుకున్నారు.

చీమలాపల్లిలో అయ్యప్ప అంబలం పూజ



అయ్యప్పస్వామి అంబలం పూజ జరుగుతున్న దృశ్యం

అచ్యుతాపురం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : చీమలాపల్లిలో మంగళవారం రాత్రి అయ్యప్పస్వామి అంబలం పూజను ఘనంగా నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన గుర్రాల రాంబాబు ఏర్పాటు చేసిన ఈ పూజా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాల ధరించి భక్తులు తరలి వచ్చి చక్కని పాటలతో భజనలు చేశారు. వినాయకుడు, సుబ్రమ్మణ్యస్వామి, గౌరీ పరమేశ్వరులు, లక్ష్మీదేవితో పాటు అయ్యప్ప స్వామికి విశేష పూజలు జరిపారు

జనవాణిలో 45 మంది అర్జీలు

- ప్రతి సమస్యకు పరిష్కారం చూపేలా కృషి
- ఎంపీడీవో కొండలరావు



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఎంపీడీవో కొండలరావు, తదితర అధికారులు

ఎలమంచిలి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి జిల్లా పరిషత్ అతిథి గృహంలో బుధవారం ఎంపీడీవో కె.ఎస్.కొండలరావు జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలువురితో స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి వారం ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ నిర్వహించేవారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో అధికారులు చేపట్టారు. సుమారు 45కి పైగా అర్జీలు అందాయి. వీటని ఆయా శాఖలకు పంపి న్యాయం జరిగేలా చూస్తామని వారి హామీ ఇచ్చారు. అధికారులు కూడా వీటిపై దృష్టి సారిస్తేనే ప్రజలు మున్ముందు మరిన్ని అర్జీలు అందజేసేందుకు ఉత్సాహం చూపుతారని గ్రహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

మునగపాక, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) మునగపాక మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా రేబాక రవికుమార్, బండారు శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం ఫెడరేషన్ మండల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. గౌరవ వాధ్యక్షురాలిగా టి.అలివేలు, సహాధ్యక్షులుగా పీల ఆశ, దాడి వెంకటరామఅప్పారావు, కోశాధికారిగా చింతాడ వెంకటరమణ తదితరులను ఏక గ్రీవంగా ఎన్నికున్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మి ఎన్నికలు అధికారిగా వ్యవహరించారు.

నేటి నుంచి కొత్తూరులో గుమ్మడి పేరంటాల ఉత్సవం

రాంబిల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొత్తూరులో గుమ్మడి పేరంటాల ఉత్సవం గురువారం ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. రెండురోజుల పాటు ఈ వేడుక జరగనుంది. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కుటుంబంతో సహా విచ్చేసి వేడుకలను ప్రారంభించనున్నారు. ఇప్పటికే వీధులన్నీ విద్యుదీపాలంకణతో ధగధగలాడుతున్నాయి. వేకువజామున అర్చకులు పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

గిరి ప్రదక్షిణలో భక్తులకు సేవ



ఉప్పవరంలో కమలాలు, బత్తాయిలు అందజేస్తున్న పెద్దలు

అచ్యుతాపురం రూరల్ : రాంబిల్లి మండలం పంచదార్లలోని ఉమా ధర్మలింగేశ్వరస్వామి గిరి ప్రదక్షిణకు మండలం నలుమూలల నుంచి భారీగా భక్తులు తరలి వెళ్లారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆ వేడుకను ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా మల్లవరం, ఉప్పవరం, యర్రవరం, కొండకర్ల, చోడపల్లి, అచ్యుతాపురం, వెదురువాడ గ్రామాల ప్రజలు దారి పొడుగునా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. టాయిలెట్లు వంటివి ఏర్పాటు చేశారు. మల్లవరం గ్రామంలో సర్పంచ్ పిన్నమరాజు వాసు, రాజీ దంపతుల ఆధ్వర్యంలో పులిహోర, స్నాక్స్ మంచినీరు ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ కండిపిల్లి శ్రీనివాసరావు, అంబిక దంపతులు టీ, మజ్జిగ, మంచినీటిని ఏర్పాటు చేశారు. ఉప్పవరంలో మాజీ సర్పంచ్ చిన్ని శ్రీనివాసరావు చేతుల మీదుగా కమలాలు, బత్తాయి పండ్లు, బిస్కట్లు, టాటా గ్లూకోజ్‌లను భక్తులకు పంచిపెట్టారు. అలాగే చోడపల్లిలో గ్రామ సర్పంచ్ దంపతులు గండిబోయిన వెంకట్, భాను, టీడీపీ నాయకులు కూనిశెట్టి రమణ, అచ్యుతాపురం వ్యాపారస్తులు కొణతాల అప్పారావు, గెంజి వెంకట సత్యనారాయణ, వెంకి, శివరాం, రాంబాబు, సీఐటీయూ నాయకుడు కూండ్రపు సోమునాయుడుల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, మజ్జిగ వంటివి అందజేశారు.



చోడపల్లిలో పులిహోర, మజ్జిగ పంపిణీ

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో భాస్కర్ ప్రతిభ



అచ్యుతాపురం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల నాలుగున కొవ్వూరులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థి కుషన్ భాస్కర్ ద్వితీయ బహుమతి సాధించాడని అచ్యుత విద్యా సంస్థల కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు బుధవారం తెలిపారు. సీఈసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న బాలుడు అద్భుతంగా ఆడి విద్యాలయానికి మంచి పేరుప్రఖ్యాతులు తెచ్చాడని ప్రశంసించారు.

మూలపేటలో సిమెంట్ కుండీల ఏర్పాటు



మూలపేటలో సిమెంట్ కుండీలను ఏర్పాటు చేసిన పాలకవర్గం

మునగపాక, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా పంచాయతీ పాలకవర్గం సిమెంట్ కుండీలను ఏర్పాటు చేసింది. మండలంలోని మూలపేట గ్రామ పంచాయతీ పాలకవర్గం బుధవారం ప్రధాన కూడలిలో వాటిని అందుబాటులో ఉంచింది. ఈ సందర్భంగా సర్పంచ్ బీశెట్టి గంగ అప్పలనాయుడు మాట్లాడుతూ చాలా మంది చెత్తను రోడ్లపై ఇష్టారాజ్యంగా పారబోస్తుండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఇది గుర్తి ఈ కార్యక్రమాన్ని చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొల్లేటి దేవి, పలువురు వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుడివాడలో నేత్ర వైద్య శిబిరం



రోగులకు నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యుడు

ఎస్.రాయవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడివాడ గ్రామంలో బుధవారం టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ నల్లపరాజు వెంకటరాజు ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. హెల్ప్ ఫుల్ హ్యాండ్స్ సామాజిక వారధి స్వచ్ఛంద సేవా సంస్థతో పాటు శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి స్థానికులతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన 90 మంది హాజరయ్యారు. వీరికి కంటి పరీక్షలు చేసిన అనంతరం 35 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత పినపాత్రుని గణేశ్, బొట్ట వరహాలు, రమణ, స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ఎ.రమణ, శంకర్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

పాడేరు-భద్రాచలం ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరణ

పాడేరు రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పాడేరు నుంచి భద్రాచలానికి నడుపుతున్న ఎక్స్‌ప్రెస్ సర్వీసు బుధవారం నుంచి పునరుద్ధరించినట్టు స్థానిక డిపో మేనేజర్ పసగాడ శ్రీనివాసరావు తెలిపారు. అలాగే, ఈ బస్సు వేళల్లో మార్పు చేసినట్టు వివరించారు. గతంలో ఈ సర్వీసు పాడేరులో సాయంత్రం 4 గంటలకు బయలుదేరేదని, ఇకపై మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి భద్రాచలానికి రాత్రి 11 గంటలకు చేరుతుందన్నారు. అలాగే, భద్రాచలంలో ఉదయం 7 గంటలకు బయలుదేరి సాయంత్రానికి పాడేరు చేరుకుంటుందన్నారు. ఈ సర్వీస్‌కు ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించామని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వలిసె పూల సోయగం



కుసుమవలసలో వలిసె పూలు

దుంబ్రిగుడ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుసుమవలసలో జాతీయ రహదారిని ఆనుకుని వలిసె పూలు మైమరిపిస్తున్నాయి. కనుచూపు మేరలో పచ్చని రంగుతో ఆకర్షిస్తున్నాయి. వాహనచోదకులు, పర్యాటకులు వీటిని సెల్‌ఫోన్‌లలో బంధిస్తున్నారు.

నేడు ఏపీఎఫ్‌డీసీ కాఫీ కార్మికుల బంద్

పాడేరు రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కారం కోరు తూ పాడేరు డివిజన్ పరిధిలో ఏపీఎఫ్‌డీసీలో పరిధిలోని కాఫీ కార్మికులు గురువారం పనులు బంద్ చేస్తున్నట్టు కాఫీ కార్మికుల సంఘం గౌరవాధ్యక్షుడు లింగేటి సుందరరావు తెలిపారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 నవంబరులో జరిగిన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆందోళన చేపడతామన్నారు.

శివ సన్నిధిలో పున్నమి కాంతులు

- ఘనంగా కార్తీక పౌర్ణమి
- కిటకిటలాడిన శివాలయాలు



రాజుగారిబీడు శివాలయంలో జ్వాలా తోరణం ప్రదర్శన



నక్కపల్లి: ఉపమాక శివాలయంలో భక్తుల రద్దీ

పాయకరావుపేట/పాయకరావుపేట రూరల్/నక్కపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పవిత్ర కార్తీక పౌర్ణమి కాంతులతో శివాలయాలు మెరిసిపోయాయి. పాయకరావుపేట నియోజకవర్గ కేంద్రంతో పాటు నక్కపల్లి, మండలంలోని శివాలయాలు బుధవారం కిటకిటలాడాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ భక్తులు ఆలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. నక్కపల్లి ఉపమాక శివాలయంలో క్యూలైన్లు నిండిపోయాయి. పీఏసీఎస్ చైర్‌పర్సన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఉపవాస దీక్షలు చేపట్టిన మహిళా భక్తులు ఉసిరి, బిల్వ వృక్షాలు, ధ్వజస్తంభాల వద్ద పుణ్యదీపాలు వెలిగించారు. అలాగే పాయకరావుపేట మండలంలోని ఎల్టీ కాలనీ, రాజుగారిబీడు, బృందావనం, తాండవ నది అవతల ప్రాంతాల్లో ఉన్న శివాలయాలకు తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. శివాలయాల్లో దీపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజుగారిబీడులోని లక్ష్మీగణపతి శివాలయం, బృందావనం సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద జ్వాలా తోరణం వెలిగించి భక్తులు ప్రదక్షిణం చేశారు. అలాగే కాంగ్రెస్ నాయకుడు జగతా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెద్దిపాలెం కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయం సమీపంలోని హృదయగిరిపై కార్తీక జ్యోతిని వెలిగించారు. కొన్ని సంవత్సరాలుగా కొండపై జ్యోతిని వెలిగించడం ఆనవాయితీగా వస్తున్నట్టు ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జ్యోతిని దర్శించుకున్నారు.

సర్వసిద్ధి శివాలయ అర్చకుడి తీరుపై భక్తుల ఆగ్రహం

- ఉదయం 6 గంటలైనా తెరవని ఆలయం గేటు
- అర్చకుడిని నిలదీసిన భక్తులు.. దేవదాయ శాఖ ఈవోకు ఫిర్యాదు



గ్రామస్థులను విచారిస్తున్న దేవదాయ శాఖ ఈవో సాంబశివరావు

ఎస్.రాయవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సర్వసిద్ధి గ్రామంలో శివాలయ అర్చకుడి తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం కార్తీక పౌర్ణమి కావడంతో తెల్లవారుజాము నుంచే శివాలయానికి తరలివచ్చిన భక్తులు, ఉదయం 6 గంటలు గడిచినా అర్చకుడు వీరభద్రశర్మ ఆలయ గేట్లు తెరవకపోవడంతో అసహనంతో వెనుదిరిగారు. అలాగే శివాలయంలోనే పీఠం పెట్టుకుని పూజలు చేస్తున్న అయ్యప్ప స్వాములు ఆలయ గేటు తెరిచి ఉండకపోవడంపై అర్చకుడు వీరభద్రశర్మను ప్రశ్నించారు. కొన్ని నెలలుగా తనకు జీతం ఇవ్వలేదని, అందుకే గేటు తెరవలేదని అర్చకుడు బదులిచ్చాడు. జీతం ఇవ్వకపోతే సంబంధిత అధికారులను అడగాలని, శివాలయం గేటు తెరవకుండా పీఠం పెట్టుకున్న భక్తులకు ఇబ్బంది కలిగించడం ఏమిటని అర్చకుడ్ని ప్రశ్నించారు. అయినప్పటికీ అర్చకుడు ఆలయ గేటు తెరవకపోవడంతో టీడీపీ నాయకులు పి.సతీశ్, జి.గోవిందరావుకు స్థానికులు తెలిపారు. దేవదాయ శాఖ ఈవో సాంబశివరావుకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఈవో గ్రామానికి వచ్చి విచారణ చేపట్టి అర్చకుడికి మెమో జారీ చేసినట్టు టీడీపీ నేత సతీశ్ తెలిపారు.

తోడపెద్దుకు భక్తిశ్రద్ధలతో తొలి పూజ



తోడపెద్దును ఊరేగింపుగా తీసుకువస్తున్న భక్తులు

నక్కపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతంపాలెం గ్రామంలో బుధవారం తోడపెద్దుకు భక్తిశ్రద్ధలతో తొలి పూజ చేశారు. రేబాక మాజీ సర్పంచ్ జి.శ్రీహరి రాజు నివాసం నుంచి సీతంపాలెం గ్రామస్థులు నూతన తోడపెద్దును ఊరేగింపుగా తీసుకొచ్చారు. సింహాద్రి అప్పన్నగా తోడపెద్దును భావించి బొట్టుపెట్టిన అనంతరం ఆనాయితీ ప్రకారం పూజలు చేసి హారతులిచ్చారు. అనంతరం గ్రామంలో తప్పెటగుళ్ల ప్రదర్శనతో ఊరేగింపు జరిపారు.

రాష్ట్ర స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలకు గుంటపల్లి విద్యార్థిని ఎంపిక

పాయకరావుపేట రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలకు గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని ద్రాక్షవరపు రాణి ఎంపికైనట్టు హెచ్ఎం జి.రామారావు తెలిపారు. ఈ నెల 4న కె.కోటపాడు మండలంలోని పాతవలస ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో రాణి ప్రతిభ కనబర్చి, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు.

నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలకు జ్యోతిప్రకాశ్

నక్కపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పి.జ్యోతిప్రకాశ్ నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి బుధవారం తెలిపారు. ఈ మేరకు ప్రకాశ్‌ను అనకాపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి వినోద్‌బాబును అభినందించారన్నారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో జరగనున్న మాక్ అసెంబ్లీకి జ్యోతి ప్రకాశ్ హాజరవుతాడని ఆమె చెప్పారు.

పోలవరం కాలువ పనులతో నష్టం లేదు..



దుర్గానగర్‌లో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

పాయకరావుపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులో చేపడుతున్న పోలవరం ఎడమ కాలువ నిర్మాణ పనులతో ప్రజలకు ఎటువంటి నష్టం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని టీడీపీ మండల అధ్యక్షుడు చించెలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు తెలిపారు. పట్టణంలోని దుర్గానగర్‌లో రెవెన్యూ, ఆర్అండ్‌బీ, ఇరిగేషన్ అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ శివారులో జరుగుతున్న పోలవరం కాలువ నిర్మాణ పనుల్లో బాంబ్ బ్లాస్టింగ్ వల్ల సమీప నివాస ప్రాంతాల్లోని ఇళ్లకు ఎటువంటి నష్టం జరగకుండా హోం మంత్రి అనిత చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందవద్దని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, పి.శ్రీను, గొర్రెల రాజబాబు, బొంది కాశీవిశ్వనాథం, ఎం.నారాయణరావు, పి.విలియంకేరి, వి.అప్పారావు, జి.నాగు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

ఎస్.రాయవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు శుక్రవారం అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ అనకాపల్లి ఈఈ రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. బసవపాడు, ఉప్పరాపల్లి, వెంకటాపురం, లింగరాజుపాలెం, జేవీ పాలెం, సర్వసిద్ధి, కర్రివానిపాలెం గ్రామాలతో పాటు సైతారుపేట, వాకపాడు ఆక్వా చెరువుల ప్రాంతాల్లో ఉదయం 9 మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. విద్యుత్ లైన్లపై ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనుల్లో భాగంగా సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

పాయకరావుపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.అప్పలరాజు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో ఏపీ బెస్త కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్‌ను కలిసి మత్స్యకారుల సమస్యలు వివరించినట్టు చెప్పారు. తీర ప్రాంతంలో రసాయన పరిశ్రమల్లోని వ్యర్థాలను సముద్రంలో విడిచిపెడుతుండడం వల్ల మత్స్య సంపద తగ్గుతుందని, దీంతో మత్స్యకారులు జీవనోపాధి కోల్పోవడంతో పాటు ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపామన్నారు. అంతకుముందు మోసా అప్పలరాజు ఆధ్వర్యంలో జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బెస్త కార్పొరేషన్ పాలవర్గాన్ని సత్కరించారు. కార్యక్రమంలో నాఫ్ రాష్ట్ర అడ్వయిజర్ గొల్ల ఏకాశ్వరి, వర్కింగ్ సెక్రటరీ వెంకటేశ్ పాల్గొన్నారు.

నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయండి

ఎస్.రాయవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని డిప్యూటీ ఎంపీడీవో బంగారు సత్యనారాయణ ఆదేశించారు. సైతారుపేట, వేమగిరి, సర్వసిద్ధి, జేవీ పాలెం, పేటసూదిపురం గ్రామాల్లో పారిశుధ్య, తాగునీటి సరఫరా పనులను బుధవారం పర్యవేక్షించారు. ఇందులో భాగంగా సైతారుపేటలోని తాగునీటి ట్యాంకు క్లోరినేషన్ పరిశీలించాక కార్యదర్శులతో మాట్లాడారు. క్లోరినేషన్ తరువాతే తాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. అనంతరం పలు గ్రామాల్లో గల సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి, వాటిని మరింత మెరుగ్గా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వసంతకుమారి, కృష్ణ, జోషి, గిరిబాబు, రామలక్ష్మి పాల్గొన్నారు.

ముందు జాగ్రత్తలతో చీడపీడల నివారణ

నక్కపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): వరి సాగులో ముందస్తు యాజమాన్య చర్యల ద్వారా చీడపీడలను నివారించవచ్చునని సస్యరక్షణ శాస్త్రవేత్త బి.నాగేంద్ర ప్రసాద్ సూచించారు. మండలంలోని డొంకాడ, గొడిచెర్ల గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై రైతులకు శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖాధికారులు అవగాహన కల్పించారు. సూక్ష్మ పోషకాల యాజమాన్యం గురించి శాస్త్రవేత్త నాగేంద్రప్రసాద్ వివరించారు. ఏవో ఉమాప్రసాద్ జింకులోపం లేకుండా ఎటువంటి చర్యలు చేపట్టాలో తెలియజేశారు. తుఫాన్ ప్రభావం వల్ల కొన్ని చోట్ల ఆకుముడత పురుగు, కాండం తొలుచు పురుగును గుర్తిస్తే చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రశాంతి పాల్గొన్నారు.



జాబ్‌మేళాలో ఆఫర్ లెటర్లు పొందిన నిరుద్యోగులతో ఎమ్మెల్యే రాజు

యువత ఉపాధికి ప్రతి నెలా జాబ్‌మేళాలు

▸▸ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

చోడవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రతి నెలా ప్రభుత్వం జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నదని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పనకు ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వివిధ కంపెనీలు విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, ఎంపీడీవో ఆంజనేయులు, నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధి గోవిందరావు, జనసేన నాయకులు సిరిపురపు రమేశ్,ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోండి

జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి డాక్టర్ రామ్మోహనరావు



ఖండేపల్లిలో రైతులతో మాట్లాడుతున్న పశు సంవర్థక శాఖ జిల్లా అధికారి

చోడవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పాడి పశువుల ఆరోగ్యంపై రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి డాక్టర్ బి.రామ్మోహనరావు సూచించారు. మండలంలోని ఖండేపల్లి, లక్కవరం గ్రామాల్లో బుధవారం పర్యటించిన ఆయన పాడి రైతులతో మాట్లాడారు. తుఫాన్ తరువాత పశువుల పరిస్థితి గురించి రైతులను ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూపశువులకు ఉపయోగించే దాణాతో పాటు, తుఫాన్ తరువాత పశువులకు వచ్చే అనారోగ్య పరిస్థితులను కూడా గమనించి తగిన సూచనలు పొందాలని చెప్పారు. అలాగే పాడి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. అంతకు ముందు స్థానిక పశువుల ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు.

దత్తత స్వీకారంపై అవగాహన సదస్సులు

▸▸ ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి



బాల సదనం వసతిగృహంలో పిల్లలతో మాట్లాడుతున్న పీడీ సూర్యలక్ష్మి

నర్సీపట్నం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): అనాథ పిల్లల దత్తత స్వీకారంపై నెలాఖరు వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి చెప్పారు. నర్సీపట్నం బీసీ కాలనీలోని బాల సదనం వసతి గృహాన్ని బుధవారం సందర్శించారు. అక్కడ పిల్లలతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకంలో 18 సంవత్సరాలు లోపు తల్లిదండ్రీ లేని అనాథ, తల్లి ఉండి తండ్రి లేని, తండ్రి ఉండి తల్లి లేని, తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురైన పిల్లలకు నెలకి రూ.4 వేలు కేంద్రం ఆర్థిక సహాయం చేస్తున్నదన్నారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల భవనాలను పూర్తి చేయడానికి ప్రతిపాదనలు పంపామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో జీవీరమణ, బాల సదనం సిబ్బంది పాల్గొన్నారు.

కోళ్ల ఫారం తొలగించాలని ధర్నా



కోళ్ల ఫారం తరలించాలంటూ నినాదాలు చేస్తున్న పెదపాచిల గ్రామస్థులు

రావికమతం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): వ్యాధులకు ఆస్కారం ఉన్న కోళ్ల ఫారాన్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ గర్నికం పంచాయతీ శివారు పెదపాచిల గ్రామస్థులు ధర్నా చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట బుధవారం ఈ కార్యక్రమం చేపట్టారు. చినపాచిల-పెదపాచిల గ్రామాలకు మధ్యలోని ఊరమెట్ట సమీపంలో చినపాచిలకు చెందిన వారు ఆరేళ్ల క్రితం అన్ని అనుమతులతోకోళ్ల ఫారం ఏర్పాటు చేశారని, కుటుంబ సభ్యులే జీవనోపాధి పొందుతున్నారని ఈ సందర్భంగా గ్రామస్థులు తెలిపారు. అయితే ఈ కోళ్ల ఫారం సమీపంలోనే ఓ వ్యక్తి కొత్తగా మరో కోళ్ల ఫారం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే కోళ్ల ఫారంతో పాటు పాత ఫారం కూడా తొలగించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున తక్షణమే వీటిని తొలగించాలని డిప్యూటీ ఎంపీడీవో సీతారామస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కె.రాము, కె.సత్తిబాబు, పి.వరహాలు, వి.నూకరాజు, వై.కుమార్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఆర్‌ఈసీ రోడ్డు గుంతల పూడ్చివేత

'ఆంధ్రజ్యోతి' ఎఫెక్ట్



ఎక్స్‌కవేటర్‌తో గొయ్యిలను పూడ్చుతున్న దృశ్యం

రావికమతం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): రావికమతం నుంచి తోటకూరపాలెం వెళ్లే ఆర్ఈసీ రోడ్డులో గుంతలు పూడ్చివేతకు గుడ్డిప పంచాయతీ పాలకవర్గం శ్రీకారం చుట్టింది. ఆర్ఈసీ రోడ్డు దుస్థితిపై ఈ నెల 3వ తేదీన 'అడుగుకో గొయ్యి.. గజానికో గుంత' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రత్యేక కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై ఆర్అండ్‌బీ శాఖ కనీసం పట్టించుకోకపోయినా, గుడ్డిప గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు, స్థానిక ప్రజలు స్పందించారు. ఈ మేరకు గొంప జంక్షన్ నుంచి తట్టబంద ఆదర్శ పాఠశాల వరకు మూడు కిలోమీటర్ల మేర భారీ గుంతలను గ్రావెల్‌తో పూడ్చారు. అయితే ఆర్అండ్‌బీ శాఖ అధికారులు స్పందించి తట్టబంద నుంచి రావికమతం వరకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి బస్సులను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

కల్వర్టు కుంగింది.. బస్సు ఆగింది!

కృష్ణారాయుడుపేట దగ్గర నిలిచిపోతున్న ఆర్టీసీ సర్వీసులు

వాహనాల రాకపోకలు నిషేధిస్తూ ఇనుప కంచె ఏర్పాటు

మూడు నెలలుగా మరమ్మతు పనులు చేపట్టని జీవీఎంసీ

ప్రయాణికులకు అదనంగా చార్జీలు.. విలువైన కాలం వృథా

తప్పని వ్యయప్రయాసాలు.. గంటల కొద్దీ సమయం నిరీక్షణ

దేవరాపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ అధికారుల నిర్లక్ష్యం ఆర్టీసీ ప్రయాణికులకు శాపంగా పరిణమించింది. ప్రధాన రహదారిపైన కాలువపై కుంగిపోయిన కల్వర్టును గాలికొదిలేయడంతో బస్సుల రాకపోకలు స్తంభించిపోయాయి. కల్వర్టు పనులు చేపట్టాలని ఎంత మొత్తుకుంటున్నా కనీసం పట్టించుకోకపోవడంతో దేవరాపల్లి ప్రజలకు వ్యయప్రయాసాలు తప్పడం లేదు.

దేవరాపల్లి-కొత్తవలస రహదారిలోని కృష్ణారాయుడుపేట వద్ద జీవీఎంసీ కాలువపై ఉన్న కల్వర్టు మూడు నెలల క్రితం కుంగిపోయింది. రైవాడ జలాశయం నుంచి విశాఖపట్నం నగర పాలక సంస్థకు నీరు సరఫరా చేసే ఈ కాలువపైనే కల్వర్టు దెబ్బతింది. దీంతో వాహనాల రాకపోకలు జరగకుండా అధికారులు అక్కడ ఇనుప కంచె అడ్డంగా వేశారు. ఫలితంగా విశాఖపట్నం, దేవరాపల్లి బస్సులు కృష్ణారాయుడుపేట వద్ద ఆగిపోతున్నాయి. దీంతో దేవరాపల్లి నుంచి దాదాపు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణారాయుపేటకు వెళ్లడానికి ప్రయాణికులు ఆపసోపాలు పడుతున్నారు. దేవరాపల్లి నుంచి విశాఖపట్నం బస్సు చార్జీ రూ.50 కాగా, ఇప్పుడు దేవరాపల్లి నుంచి కృష్ణారాయుడుపేటకు ఆటోలో వెళ్లడానికే రూ.50 వెచ్చించాల్సి వస్తోందని ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. మొత్తంగా విశాఖపట్నం వెళ్లడానికి రూ.90 ఖర్చవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దీనికితోడు ఆటోల కోసం దేవరాపల్లిలో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. సరికదా వ్యయప్రయాసాకోర్చి కృష్ణారాయుడుపేట దగ్గకు వెళ్తే, అక్కడ కూడా బస్సులు సమయానికి రావడం లేదు. వచ్చిన బస్సుల్లో కొన్ని ఆపకుండా వెళ్లిపోతున్నాయి. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు.

సుమారు మూడు నెలలుగా ఈ కష్టాలను ఎదుర్కొంటున్నారు. కృష్ణారాయుడుపేట వద్ద కల్వర్టుకు మరమ్మతులు చేపట్టి దేవరాపల్లి వరకు బస్సులు నడపాలని ఎంత వేడుకుంటున్నా అధికారుల్లో చలనం లేకపోతోందని వారంతా తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ పనులు చేపట్టడానికి రూ.91 లక్షలతో జీవీఎంసీ టెండర్లు కూడా పిలిచిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. కాని మరమ్మతు పనులు మాత్రం ఎప్పటికి చేపడతారో స్పష్టత లేకపోవడంతో, ఇంకా ఎన్నాళ్లు ఈ కష్టాలు అనుభవించాలని ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.



దేవరాపల్లి-కొత్తవలస రోడ్డులో కృష్ణారాయుడుపేట వద్ద వేసిన ఇనుప కంచె



దేవరాపల్లిలో బస్సులు, ఆటోల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

రెండు గంటలకు పైగా నిరీక్షిస్తున్నాం..

-ప్రభాకర్, జీజే కళాశాల అధ్యాపకులు



కృష్ణారాయుడుపేట వద్ద బస్సులు నిలిపివేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. జనాలు ఎక్కువగా ఉంటే బస్సులు ఆపడం లేదు. ఒక బస్సు తప్పిందా రెండు గంటలు నిరీక్షించాల్సి వస్తున్నది. గతంలో సుజాత నగర్ నుంచి దేవరాపల్లి రావడానికి రూ.50 అయ్యేది. ప్రస్తుతం రూ.90 ఖర్చవుతున్నది. దీంతో సమయం, డబ్బులు నష్టపోతున్నాం. అధికారులు స్పందించి కల్వర్టు పనులు చేపట్టాలి.

జీవీఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

-డి.వెంకన్న, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు



కృష్ణారాయుడుపేట వద్ద కల్వర్టు పనులు చేపట్టాలని ప్రయాణికులు మూడు నెలలుగానే కోరుతున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడా ప్రజా సంఘాలు నాయకులు ఈ సమస్యపై ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడం దారుణం. ఇప్పటికైనా కల్వర్టు పనులు చేపట్టకపోతే జీవీఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం.

ఉపాధి సిబ్బంది తీరుపై సర్పంచుల ఆగ్రహం

ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండా

ఉపాధి పనులు ఎలా చేపడతారని నిలదీత

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం



సమావేశంలో ఐసీడీఎస్ పీవోను నిలదీస్తున్న సర్పంచ్ రాంబాబు

చోడవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం సిబ్బంది పనితీరుపై సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండానే పనులు ఎలా చేపడుతున్నారని నిలదీశారు. దీంతో మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. ఎంపీపీ గాడి కాసు అధ్యక్షతన బుధవారం మండల సమావేశం నిర్వహించారు. అంకుపాలెం, గవరవరం, జన్నవరం పంచాయతీల సర్పంచులు మాట్లాడుతూ ఉపాధి పనులకు సంబంధించి కనీస సమాచారం ఇవ్వడం లేదని సిబ్బందిపై మండిపడ్డారు. దీనిపై ఎంపీడీవో ఆంజనేయులు మాట్లాడుతూ సర్పంచులకు సమాచారం ఇవ్వడంతో పాటు గ్రామసభల తీర్మానాల మేరకు ఉపాధి పనులు చేపట్టాలని ఉపాధి ఏపీవోకు ఆదేశించారు. గ్రామాల్లో ప్రస్తుతం రైతులకు యూరియా అవసరం ఎక్కువగా ఉన్నప్పటికీ, వ్యవసాయ అధికారులు సరఫరా చేయకపోవడాన్ని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎక్కువగానే ఉన్నాయని, వీటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఇక గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలపై పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది పనితీరు సరిగా లేదని ఐసీడీఎస్ పీవో మంగతాయారును సర్పంచులు నిలదీశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఆంజనేయులు, తహసీల్దార్ రామారావు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రామప్పారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు తెనుగుపూడి విద్యార్థులు

దేవరాపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తెనుగుపూడి గురుకుల విద్యార్థులు వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ విశాఖపట్నం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్-14 విభాగంలోని కె.కోటపాడు జరిగిన పోటీల్లో వీరు విశేష ప్రతిభ కనబర్చారు. ఈ మేరకు పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి జి.జశ్వంత్, తొమ్మిదో తరగతి విద్యార్థి సిహెచ్.అశోక్ బంగారు పతకాలు సాధించారు. దీంతో చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని ప్రిన్సిపాల్ విక్టర్‌పాల్ తెలిపారు. విద్యార్థులతో పాటు పీడీ ఉమామహేశ్, పీఈటీ తరుణ్‌ను స్కూల్ కమిటీ చైర్మెన్ నరసింహమూర్తి అభినందించారు.



పతకాలతో విద్యార్థులు, ప్రిన్సిపాల్, సిబ్బంది

గొర్రెలు, మేకల పెంపకందారుల ఆందోళన

చోడవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంటా శ్రీరాం మాట్లాడుతూ పెంపకందారులకు బీసీ కార్పొరేషన్, ఎన్‌సీడీసీ రుణాలు ఇవ్వాలని, 50 శాతం రాయితీతో రూ.5 లక్షల వరకు రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. గొర్రెలకు, మేకలకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని, ఉచిత బీమా పథకం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పినబోయిన అప్పారావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ,

తామరబ్బ గ్రామ కమిటీ ఎన్నిక

దేవరాపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తామరబ్బ పంచాయతీలో టీడీపీ గ్రామ శాఖ ఎన్నిక బుధవారం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షుడిగా జడ్డేటి రమణమూర్తి, ఉపాధ్యక్షుడిగా మహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మొసలి దేముళ్లు ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమం పార్టీ సీనియర్ నాయకుడు ముక్కు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం

నాతవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఐకమత్యంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమని తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ పేర్కొన్నారు. వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా జాతీయ సమైక్యతను చాటుతూ బుధవారం నాతవరంలో వంద మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థులతో కలిసి అధికారులు, ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ వంటి ఎన్నో ప్రాంతాలను భారతదేశంలో విలీనం చేసి దేశ ఐక్యతకు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యశ్రీనివాసు, డిప్యూటీ తహశీల్దార్ రాజు, ఎంఈవో కె.వరహాలబాబు, ఎస్ఐ తారకేశ్వరరావు, నాతవరం పీఏసీఎస్ చైర్మన్ అపిరెడ్డి మాణిక్యం, మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు, టీడీపీ సినియర్ నేత ఇటంశెట్టి సీతారామ్మూర్తి, తెలుగుయువత మండల అధ్యక్షుడు పోలుపర్తి సాయి, ఉప సర్పంచ్ అప్పలరాజు, హైస్కూల్ హెచ్ఎం కూండ్రపు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి లాలం శేషు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా యాప్‌పై అవగాహన ర్యాలీ

గొలుగొండ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): 'మన డబ్బులు-మన లెక్కలు' యాప్‌పై పుత్తడిగైరంపేట గ్రామంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం కరుణానిధి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలంటే పుస్తక నిర్వహణ తప్పనిసరి అన్నారు. 'మన డబ్బులు-మన లెక్కలు' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పొదుపు, అప్పులకు సంబంధించి పూర్తి సమాచారం పొందాలని సూచించారు. సభ్యులకు సంఘ లావాదేవీలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్తి రమణ, నాయకులు పత్తి సత్తిబాబు, నాయుడు, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు



రావికమతంలోని కోదండ రామాలయంలో 108 మంది దంపతులతో చేస్తున్న వ్రతాలు



నర్సీపట్నంలోని బలిఘట్టం కొండపై అఖండ జ్యోతిని వెలిగిస్తున్న అర్చకులు

నర్సీపట్నం/నర్సీపట్నం అర్బన్/గొలుగొండ/కృష్ణాదేవిపేట/రావికమతం/బుచ్చెయ్యపేట/ దేవరాపల్లి/రోలుగుంట: కార్తీక పౌర్ణమి వేడుకలను బుధవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. నర్సీపట్నం బలిఘట్టం కొండ మీద అఖండ జ్యోతిని వెలిగించారు. రావికమతంలోని కోదండ రామాలయంలో అర్చకులు వాసుదేవాచార్యులు, వెంకట రామగోపాలాచార్యులు, పవన్‌కుమార్ 108 మంది దంపతులతో సామూహిక వ్రతాలను ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి రోజున ప్రతి ఏటా ఈ కార్యక్రమం చేపడతారు. ఆలయాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెవెన్యూ, పోలీసు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.

స్వదేశీ వస్తువుల వినియోగంపై విస్తృత ప్రచారం

▸▸ బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు

చీడికాడ,నవంబరు5,(ఆంధ్రజ్యోతి): స్వదేశీ వస్తువుల వినియోగంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు సూచించారు. మండలంలోని తునివలస గ్రామంలో బుధవారం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శక్తి కేంద్ర కమిటీల బలోపేతం, మన ఊరు మన జెండా, జనతా వారధి తదితర పథకాల గురించి కార్యకర్తలకు పరమేశ్వరరావు వివరించారు. అనంతరం తునివలస గ్రామానికి పేరపు సత్యనారాయణకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.50 వేల చెక్కును ఆయన అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు పాతాళం బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాడుగుల నియోజకవర్గ ఇన్‌చార్జి డి.ఈశ్వరప్రసాద్, విశాఖ డెయిరీ డైరెక్టర్ శ్రీరంరెడ్డి సూర్యనారాయణ, నాయకులు పల్లి అప్పలనాయుడు, సత్యవేణి, శివాజీరాజు తదితరులు పాల్గొన్నారు.

విషయాన్ని సరళంగా చెప్పండి

నర్సీపట్నం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): విషయాన్ని సరళంగా చెప్పగలగడం అవసరమని డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ యలమంద అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో బాల ప్రతిభా పాఠశ పోటీలలో భాగంగా బుధవారం జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అబ్దుల్ కలాం జీవిత విశేషాలపై జరిగి ఈ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భావ వ్యక్తీకరణ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు. చదివిన విషయాన్ని స్పష్టంగా చెబితేనే జీవితంలో రాణిస్తారని చెప్పారు. గురువారం సీనియర్ల విభాగంలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని పీఆర్‌టీయూ అధ్యక్షుడు డీజీనాథ్ తెలిపారు. కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా యలమంద, విశ్రాంత ఎంఈవో నాగేశ్వరరావు, ఉమాశంకర్, బాబీ మాస్టారు వ్యవహరించారు.

ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి

నర్సీపట్నం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల ప్రైవేటీకరణ, కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు అన్నారు. పెదబొడ్డేపల్లి మార్కెట్ యార్డులో బుధవారం కార్మికులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సీపీఐ శత వార్షిక ఉత్సవాలలో భాగంగా విశాఖపట్నం పౌర గ్రంథాలయం ఆవరణలో ఈ నెల 15న బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. మహిళలు పగలు పని చేయలేని పరిస్థితులు ఉన్న తరుణంలో రాత్రి వేళలో మహిళలు పని చేసేలా చట్టాలలో మార్పులు చేయడం తీవ్రంగా తప్పు పడుతున్నామన్నారు. 13 గంటలు పని చేసే విధంగా చట్టాలు చేయడం విచారకరమన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు, సభ్యులు పి.తాతబ్బాయి, చౌదరి, కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

గొలుగొండ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాతమల్లంపేట గ్రామంలో బుధవారం ప్రధాన మంత్రి ఆదివాసీ న్యాయమహా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆదివాసీలు అవగాహన కల్పించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందని పక్షంలో తమకు దరఖాస్తులు అందించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో సమస్యలు తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి, టీడీపీ నాయకులు గెడ్డం ఆనంద్, నీలాపు చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధంకండి

రావికమతం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని యువమోర్చా జిల్లా అధ్యక్షుడు గేదెల స్వరూప్ పిలుపునిచ్చారు. బీజేపీ మండల అధ్యక్షుడు గుటాల చిన్న అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తిగల నాయకులు, కార్యకర్తల పేర్లు ఇవ్వాలన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గల్లా రాజేశ్వరావు, నాయకులు డి.సత్యనారాయణ, ఎస్.మహేశ్ పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

రోలుగుంట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నిండుగొండ, రోలుగుంట. కె.నాయుడుపాలెం పాఠశాలల్లో జీవన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం జామ. సపోటా, ఇతర పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. మొక్కలను పరిరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ రమణబాబు కోరారు. అన్ని పాఠశాలల్లో శతశాతం పంపిణీ చేసి వాటి పరిరక్షణకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవివర్మ, పీఏసీఎస్ ఛైర్మన్ బాబులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో స్నేహ ప్రతిభ

నాతవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): నాలుగు మండలాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో చమ్మచింత హైస్కూల్ విద్యార్థిని స్నేహ ప్రతిభ కనబర్చింది. ఈ మేరకు నర్సీపట్నం నియోజకవర్గం స్టూడెంట్ ఎమ్మెల్యేగా ఎంపికైన స్నేహను ప్రధానోపాధ్యాయుడు కె.శివరామప్రసాద్, ఎస్ఎంసీ ఛైర్మన్ ఎ.అప్పారావు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. గత నెలలో కూడా స్నేహ మండల స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపినట్టు హెచ్ఎం శివరామప్రసాద్ తెలిపారు.

నూకాంబిక సన్నిధిలో మంత్రి గొట్టిపాటి



మంత్రి రవికుమార్‌ను సత్కరించిన అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే కొణతాల, తదితరులు

అనకాపల్లి టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక నూకాంబిక అమ్మవారిని బుధవారం విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన మంత్రికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఆలయ చైర్మన్ పీలా నాగశ్రీను, ఈవో కేఎల్ సుధారాణి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. బాలాలయంలో అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. మంత్రితో పాటు ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్సీ చిరంజీవిరావు కూడా అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు వీరిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రిని, ప్రజా ప్రతినిధులను ఆలయ చైర్మన్ పీలా నాగశ్రీను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూఎఫ్ఐడీసీ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, ఆలయ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్ సెక్షన్ కార్యాలయ భవనానికి శంకుస్థాపన



శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి రవికుమార్

అనకాపల్లి టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక నిదానందొడ్డిలో రూ.5.5 కోట్లతో నిర్మించనున్న ఈపీడీసీఎల్ సర్కిల్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యాలయ ఆవరణలో భూమి పూజ చేసి శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సీఎం రమేశ్, కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఏపీయూఎఫ్ఐడీసీ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్, ఎస్ఈ జి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్‌ను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

శివనామస్మరణతో మార్మోగిన పంచదార్ల

రాంబిల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): హరహర మహాదేవ... శంభోశంకర అంటూ భక్తుల శివనామ స్మరణల మధ్య పంచదార్ల పుణ్యక్షేత్రంలో ఉమాధర్మలింగేశ్వరస్వామివారి ఆలయం వద్ద బుధవారం ఫణిగిరి ప్రదక్షిణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని పుణ్యక్షేత్ర ప్రదక్షిణకు బయలుదేరారు. అంతకుముందు ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, పలువురు నేతలు కలిసి తెల్లవారుజామున ఉమాధర్మలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల నడుమ ఉమాధర్మలింగేశ్వరస్వామివారిని పల్లకీపై ఆశీనులను చేసి, గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టారు. భక్తుల శివనామస్మరణలతో రథం ముందుకు కదిలింది. ధారభోగాపురం, ధారపాలెం, పంచదార్ల, కొత్తూరు, గోకివాడ మూలజంప, ముడకపాలెం, చెర్లోపాలెం, నరేంద్రపురం, మల్లవరం, ఉప్పవరం, ఎర్రవరం, కొండకర్ల, చోడపల్లి, అచ్యుతాపురం, వెదురువాడ, గొర్లెధర్మవరం, వెంకటాపురం జంక్షన్ మీదుగా సాయంత్రానికి పంచదార్ల ఆలయానికి చేరింది. చేరుకున్నారు. ఆయా గ్రామాల్లో భక్తులు ఉమాధర్మలింగేశ్వరుడుని దర్శించుకుని హారతులు ఇచ్చి, కొబ్బరి కాయలు కొట్టారు. గిరి ప్రదక్షిణ పూర్తిచేసుకున్న భక్తులు కొండ దిగువున వున్న రాధామాధవస్వామి ఆలయ గర్భంలో ఆకాశధార వద్ద పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం ఫణిగిరిపైకి వెళ్లి ఉమాధర్మలింగేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. సుమారు 24 కిలోమీటర్ల మేర సాగిన ఫణిగిరి ప్రదక్షిణలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. దారిలో పలుచోట్ల మజ్జిగ, తాగునీరు, ప్రసాదాలను అందజేశారు. ఫణిగిరి ప్రదక్షిణ కార్యక్రమంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, కూటమి నాయకులు ధూళి రంగనాయకులు, వి.దినబాబు, పప్పల నూకన్నదొర, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి కాజ్‌వే

» విజయరామరాజుపేట వద్ద తాచేరు గెడ్డపై పూర్తయిన పనులు



అందుబాటులోకి వచ్చిన విజయరామరాజుపేట కాజ్‌వే

బుచ్చెయ్యపేట, నవంబరు 5 (ఆంధ్ర జ్యోతి): నర్సీపట్నం- భీమునిపట్నం (బీఎన్) రోడ్డులో విజయరామరాజుపేట వద్ద తాచేరు గెడ్డపై కాజ్‌వేను పునరుద్ధరించారు. దీంతో బుధవారం నుంచి వాహనాల రాకపోకలను అనుమతించారు. బ్రిటిష్ హయాంలో తాచేరు గెడ్డపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరడంతో 2023 డిసెంబరులో కూలిపోయింది. అప్పటి వైసీపీ ప్రభుత్వం కొత్త వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టకుండా, కూలిన వంతెన పక్కన తాత్కాలికంగా కాజ్‌వే నిర్మించి చేతులు దులుపుకుంది. గత ఏడాది, ఈ ఏడాది వర్షాకాలంలో తాచేరు గెడ్డలో వరద ఉధృతి పెరిగి, కాజ్‌వే కొట్టుకుపోవడం పరిపాటిగా మారింది. గత నెలలో 'మొంథా' తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిసి, తాచేరు గెడ్డ పొంగడంతో కాజ్‌వే కొట్టుకుపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు వీలుకాని పరిస్థితి ఏర్పడుతున్నది. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ప్రధాన రహదారి కావడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రాకపోకలను వేరే మార్గాల్లోకి మళ్లించడం, అవి సింగిల్ రోడ్లు కావడంతో తరచూ ట్రాఫిక్ స్తంభిస్తున్నది. దీనిపై పత్రికల్లో కథనాలు రావడంతో గెడ్డలో వరద ఉధృతి తగ్గిన వెంటనే అధికారులు కాజ్‌వే పునర్నిర్మాణ పనులు చేపట్టారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేసి బుధవారం సాయంత్రం నుంచి వాహనాల రాకపోకలకు అనుమతిచ్చారు. అయితే కాజ్‌వేను గ్రావెల్‌తో నిర్మించడంతో తాచేరు గెడ్డలో వరద ఉధృతి పెరిగితే మరోసారి గండి పడే ప్రమాదం వుందని స్థానికులు అంటున్నారు. ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా వుండాలంటే ప్రస్తుతం వేసిన గ్రావెల్‌పై సిమెంట్ కాంక్రీట్ వేయాలని, అంతేకాక ఇక్కడ శాశ్వత వంతెన నిర్మించాలని కోరుతున్నారు.

'తుఫాన్ వారియర్స్'కు కలెక్టర్ ప్రశంసలు



సత్కారాలు పొందిన ఉద్యోగులతో కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ జాహ్నవి, అధికారులు

అనకాపల్లి కలెక్టరేట్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ సమయంలో జిల్లాలో చేపట్టిన రక్షణ, పునరావాస చర్యలను సమర్థంగా నిర్వహించిన ఉద్యోగులను (తుఫాన్ వారియర్స్) కలెక్టర్ విజయకృష్ణన్ ప్రశంసించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడిన ఆమె తుఫాన్ ముందు, అనంతరం పరిస్థితుల్లో రెవెన్యూశాఖ ఉద్యోగులు, అధికారులు అత్యంత కృషి చేశారని అభినందించారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల రక్షణే ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. మున్ముందు కూడా తుఫాన్ వంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ముందస్తుగా సన్నద్ధతతో వ్యవహరించి ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా తుఫాన్ రక్షణ చర్యల్లో విశేషంగా కృషి చేసిన ఉద్యోగులను కలెక్టర్ సత్కరించారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగులు కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ ఎం. జాహ్నవిలను సత్కరించారు. రక్షణ చర్యల్లో కలెక్టర్ స్వయంగా ముందుండి మార్గనిర్దేశం చేయడం వల్లే సమర్థమైన సమన్వయం సాధ్యమైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి సుబ్బలక్ష్మి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మంచిచేయడంలోనే సంతృప్తి

» ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

» గూడెం గ్రామంలో విద్యుత్ సౌకర్యం ప్రారంభం



ఓ ఇంటి వద్ద స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సరఫరాను ప్రారంభిస్తున్న ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు

అనంతగిరి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాజకీయంగా కన్నా ప్రజా అవసరాలను గుర్తించి, వారికి ఎంతవరకు మంచి చేశామన్నదే జీవితంలో సంతృప్తినిస్తుందని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. మండలంలోని మారుమూల రొంపల్లి పంచాయతీ గూడెం గ్రామాన్ని బుధవారం స్థానిక జనసేన నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ముందుగా గిరిజనులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గూడెం గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రత్యేక చొరవ చూపారన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా గిరిజనులు కాగడాల వెలుగులో గడపడంపై పవన్‌కల్యాణ్ చలించిపోయారన్నారు. ఈ క్రమంలోనే రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారని చెప్పారు. అనంతరం గిరిజనుల ఇళ్లకు వెళ్లి విద్యుత్ సరఫరాకు స్విచ్ ఆన్ చేశారు. గ్రామానికి 7 కిలోమీటర్ల పక్కా రోడ్డు, గ్రామంలో తాగునీటి పథకం, పాఠశాల, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం గురించి ఉపముఖ్యమంత్రికి వివరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గిరిజనులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోని సర్పంచ్ చిరంజీవి, అరకు జనసేన పార్టీ ఇన్‌చార్జి శెట్టి చిరంజీవి, ఉమ్మడి జిల్లాల కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఐటీ ఇన్‌చార్జి డి.నవీన్‌కుమార్, మండల అధ్యక్షుడు సీహెచ్ మురళి, పి.లక్ష్మణ్, టీడీపీ మహిళ నాయకురాలు పి.నిర్మల, లక్ష్మి, విద్యుత్‌శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గిస్తున్నాం

... 5వ పేజీ తరువాయి



చౌడువాడలో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్. చిత్రంలో ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే బండారు, కలెక్టర్ విజయకృష్ణన్, కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, తదితరులు ఉన్నారు

సంభవించిన 'మొంథా' తుఫాన్ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 16 వేల విద్యుత్ స్తంభాలకు నష్టం వాటిల్లిందని, సిబ్బంది వెంటనే రంగంలోకి యుద్ధప్రాతిపదికన కొత్త స్తంభాలను వేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారని చెప్పారు.

అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ మాట్లాడుతూ, జిల్లాలో విస్తృతంగా పరిశ్రమలను ఏర్పాటు చేయించడానికి తీవ్రంగా కృషి, దీనివల్ల స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ, మంత్రి రవికుమార్‌ను అడిగిన వెంటనే నియోజకవర్గంలో రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లకు నిధులు మంజూరు చేసి, మూడు నెలల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ విజయకృష్ణన్, ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, ఈపీడీసీఎల్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, చౌడువాడ సర్పంచ్ దాడి ఎరుకునాయుడు, కింతలి సర్పంచ్ మైచర్ల భవాని, ఎంపీటీసీ సభ్యుడు మైచర్ల సన్యాసిరావు, టీడీపీ మాడుగుల మండల అధ్యక్ష, కార్యదర్శులు నందారపు సన్యాసిరావు, పుప్పాల రమేశ్, నాయకులు బండారు అప్పలనాయుడు, రొంగలి మహేశ్, యు.దేముడు, ఎన్.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యగుండం ఆలయ అభివృద్ధికి కృషి



మత్స్యగుండం ఆలయంలో నందీశ్వరుని విగ్రహం వద్ద జ్యోతి వెలిగిస్తున్న ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ

హుకుంపేట నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రాంత ప్రజల ఆరాధ్య దైవమైన మత్స్యగుండం మత్స్యలింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ తెలిపారు. బుధవారం ఆమె మఠం పంచాయతీ పరిధిలోని మత్స్యగుండాన్ని సందర్శించారు. అనంతరం మత్స్యలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఆమెను సత్కరించి, ఆలయ చరిత్రకు సంబంధించిన పుస్తకాన్ని అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్తీక మాసం, మహాశివరాత్రి పర్వదినాల్లో ఇక్కడకు వచ్చే భక్తులకు అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం దుస్తులు మార్చుకునేందుకు గదులు నిర్మిస్తామని చెప్పారు. ఆమె వెంట మఠం పంచాయతీ సర్పంచ్ శాంతికుమారి, ఆలయ కమిటీ సభ్యులు మత్స్య రాంబాబు, సింహాచలం, ఆనంద్, బాలయ్య, హరినాథ్, వెంకటప్రసాద్, సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ సూర్యనారాయణ వున్నారు.

మరో రెవెన్యూ డివిజన్

... 5వ పేజీ తరువాయి

కలెక్టర్ విజయకృష్ణన్‌ను 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధి సంప్రదించగా.. కొత్త డివిజన్ ఏర్పాటుపై హోం మంత్రి అనిత ప్రభుత్వంతో చర్చిస్తున్నారని తెలిపారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న పాయకరావుపేట/ నక్కపల్లి ప్రాంతంలో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటైతే పరిశ్రమల ఏర్పాటుకు భూకేటాయింపులు, మౌలిక వసతుల కల్పన వంటివి త్వరితగతిన జరుగుతాయని ఆమె అభిప్రాయపడ్డారు.

డీసీసీబీలో దందాపై ఆప్కాబ్ ఆరా

... 5వ పేజీ తరువాయి

లేదంటున్నారు. ఈ విషయమై ఇప్పటికే నిఘా వర్గాలు ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్టు తెలిసింది. ఇదిలావుండగా ఉమ్మడి జిల్లాలో 98 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు సదరు ప్రైవేటు వ్యక్తి ఫోన్ చేసి ప్రతినెలా కొంత మామ్ముళ్లు కింద ఇవ్వాలని ఒత్తిడి తీసుకురావడంతో అనకాపల్లి జిల్లాలో పలు సొసైటీలకు చెందిన ఉద్యోగులు తమ పరిధిలో కూటమి ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లారని తెలిసింది. సొసైటీలు నష్టాల్లో నడుస్తున్నాయని, ఇటువంటి తరుణంలో ఈ దందా ఏమిటని వాపోయినట్టు చెబుతున్నారు. డీసీసీబీలో పదోన్నతుల వ్యవహారంలో సొమ్ముల వసూళ్లపై 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనం రావడంతో విజయవాడలోని ఆప్కాబ్ ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు. ఎంతమందికి పదోన్నతి ఇచ్చారు?, వారిలో అనర్హులు ఉన్నారా?, పదోన్నతి పొందిన వారి నుంచి ఏ మేరకు వసూలు చేశారు?, పదోన్నతి పొందిన వారి వివరాలు పంపాలని బ్యాంకు ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఒకటి, రెండు రోజుల్లో ఆప్కాబ్ ప్రతినిధులు నగరంలోని డీసీసీబీని తనిఖీ చేసే అవకాశం ఉందని చెబుతున్నారు.

క్రైం... crime news

చికిత్స పొందుతూ ఒకరి మృతి



బిశ్వాస్ (ఫైల్ ఫొటో)

సబ్బవరం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): సబ్బవరంలో గత నెల 31న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మంగళవారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. అసోం రాష్ట్రం డుంబ్రి జిల్లా హకామా గ్రామానికి చెందిన మింటూ బిశ్వాస్ గాలిభీమవరం శివారు పల్లవానిపాలెం లేఅవుట్‌లో గత కొంత కాలంగా ఇళ్ల నిర్మాణ పనులు చేస్తున్నాడు. గత నెల 31వ తేదీ రాత్రి సబ్బవరం వచ్చి, మూడు రోడ్ల కూడలి నుంచి సాయినగర్ కాలనీ వైపు వెళుతున్నాడు. అనకాపల్లి వైపు నుంచి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో బిశ్వాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు విశాఖ కేజీహెచ్‌కి తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం రాత్రి చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఇతని తండ్రి బుధవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ జి.రామచంద్రరావు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి.. తొమ్మిది మంది అరెస్టు

కొయ్యూరు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మర్రివాడ పంచాయతీ దొడ్డవరంలో పేకాట ఆడుతున్నట్టు అందిన సమాచారం మేరకు బుధవారం సాయంత్రం పోలీసులు దాడి చేశారు. జూదం ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని రూ.11,300 స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్టు కొయ్యూరు ఎస్ఐ కిశోర్‌వర్మ చెప్పారు

పులపర్తి సమీపంలో ఎనిమిది మంది..

ఎలమంచిలి: మండలంలోని పులపర్తి గ్రామ సమీపంలో బుధవారం పేకాట శిబిరంపై దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నామని రూరల్ ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి రూ.5,380 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

మంగవరం శివారులో ఏడుగురు..

పాయకరావుపేట రూరల్: మండలంలోని మంగవరం గ్రామ శివారులో బుధవారం పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సుమారు రూ.5,940 నగదు, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ జి.అప్పన్న తెలిపారు.

నవ వధువు అదృశ్యంపై కేసు నమోదు

అనకాపల్లి టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): నవ వధువు అదృశ్యంపై బుధవారం ఫిర్యాదు అందినట్టు పట్టణ ఎస్ఐ కె. సంతోష్‌కుమార్ తెలిపారు. సత్యనారాయణపురం వుడా కాలనీకి చెందిన నరసింహం కుమార్తెకు గత నెల మూడో తేదీన వివాహమైందని, ఇష్టం లేని వివాహం చేశారనే బాధతో మంగళవారం ఉదయం కాలేజీకి వెళ్లి వస్తానని బయలుదేరి తిరిగి రాలేదు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

విద్యార్థిని అదృశ్యం...

స్థానిక కర్రివారివీధి లలితానగర్‌కు చెందిన విద్యార్థిని అదృశ్యమైనట్టు పట్టణ ఎస్ఐ ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఆ యువతి బయటకు వెళ్లిపోయిందన్నారు. ఎంత వెతికినా ఆమె ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

సైబర్ నేరంపై కేసు నమోదు

అనకాపల్లి టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : సైబర్ నేరంపై బుధవారం అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పట్టణ సీఐ జి.ప్రేమ్‌కుమార్ తెలిపారు. పట్టణానికి చెందిన చక్రపాణి అనే వ్యక్తి కశింకోట మండలంలోని ఒక సిమెంట్ ఫ్యాక్టరీలో ఏజీఎంగా పనిచేస్తున్నారన్నారు. 2024 డిసెంబరులో గుర్తు తెలియని వ్యక్తులు ఏంజిల్ బ్రోకింగ్ అనే వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి చక్రపాణి నంబరును యాడ్ చేశారన్నారు. అనంతరం అగంతుకులు చక్రపాణికి ఒక లింక్ పంపడంతో చక్రపాణి లింక్ ఓపెన్ చేయగా, పెట్టుబడులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించారన్నారు. దీంతో గతేడాది డిసెంబరు 16 నుంచి ఈ ఏడాది జనవరి 16 వరకు సుమారు రూ.15 లక్షలు వారు సూచించిన అకౌంట్‌కు చక్రపాణి పంపారన్నారు. బాధితుడు పలు దఫాలు లాభాల కోసం అడుగగా ఇంకా పెట్టుబడి పెడితే మరింత లాభాలు వస్తాయని చెప్పారన్నారు. అయితే అప్పటికీ అనుమానం వచ్చి మోసపోయానని గుర్తించి సైబర్ క్రైమ్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పాటు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ ప్రేమ్‌కుమార్ తెలిపారు.

పెద్దేరు నుంచి 300 క్యూసెక్కులు విడుదల

మాడుగుల రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ వర్షాల ప్రభావం తగ్గి ఐదారు రోజులు అయినప్పటికీ పెద్దేరు జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతూనే వుంది. జలాశయం ఎగువ ప్రాంతం నుంచి 480 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నది. గరిష్ఠ నీటిమట్టం 137 మీటర్లు కాగా బుధవారం సాయంత్రానికి 135.7 మీటర్లకు చేరింది. ఇన్‌ఫ్లో కొనసాగుతుండడంతో ప్రాజెక్టు అధికారులు ముందు జాగ్రత్త చర్యగా బుధవారం రాత్రి తొమ్మిది గంటలకు స్పిల్‌వేలో ఒక గేటు తెరిచి 300 క్యూసెక్కుల నీటిని నదిలోకి విడుదల చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. రైతులకు శాపం

... 5వ పేజీ తరువాయి

తెలియదు. కొంతకాలం తర్వాత రైతులు తమ ఆర్థిక అవసరాల నిమిత్తం భూమిని అమ్మడానికి యత్నించగా 22ఏ విషయం బయటపడింది. బార్క్‌కు ఇవ్వగా మిగిలిన భూములను 22ఏ నుంచి తొలగించాలని అప్పటి నుంచి రైతులు విజ్ఞప్తి చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. 22ఏలో వుండడంతో అన్నదాత సుఖీభవ/ పీఎం కిసాన్ యోజన, ఇతర పథకాలు, పంట రుణాలు అందడంలేదు. పిల్లల ఉన్నత విద్య, వివాహాలు, ఇతర అవసరాల కోసం అప్పులు చేయడం, లేదంటే కొంత భూమిని తాకట్టు పెట్టడం చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే సమస్యను పరిష్కరిస్తామని 2019లో వైసీపీ నాయకులు హామీ ఇచ్చారు. అధికారంలో వున్న ఐదేళ్లూ పట్టించుకోలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పలువురు రైతులు ఈ సమస్యను స్థానిక నాయకుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆరు నెలల క్రితం ఆయా సర్వే నంబర్లలోని భూములను 22ఏ నుంచి తప్పిస్తున్నట్టు ప్రకటన వచ్చింది. దీంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. కానీ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు. ఆయా సర్వే నంబర్లలో బార్క్ రోడ్డు నిర్మాణానికి కొంత భూమిని సేకరించినందున సబ్‌డివిజన్ చేయాల్సి వుందని, లేకపోతే క్రయవిక్రయాలకు వీలుపడదని ఎలమంచిలి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులు స్పందించి, వెంటనే సబ్‌డివిజన్ చేయాలని ఆయా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

త్వరగా సబ్‌డివిజన్ చేయాలి



పల్లి వెంకటరావు, ఎంపీటీసీ సభ్యుడు, దొప్పెర్ల

రెవెన్యూ అధికారుల అనాలోచిత చర్యల కారణంగా 15 ఏళ్ల నుంచి ఇబ్బందులు పడుతున్నాం. కుటుంబ అవసరాల కోసం భూములను అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడింది. బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడంలేదు. వ్యవసాయ ఖర్చుల కోసం అధిక వడ్డీకి అప్పు తీసుకోవాల్సి వస్తున్నది. సబ్‌డివిజన్ చేసి సెక్షన్ 'సి'లో చేరిస్తే తప్ప భూముల క్రయవిక్రయాలు జరిగే అవకాశం లేదు. రెవెన్యూ అధికారులు త్వరగా ఈ ప్రక్రియ పూర్తిచేయాలి.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	105.00
లైవ్ ధర	125.00
విత్ స్కిన్	220.00
స్కిన్ లెస్	230.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	575
విజయనగరం	579
శ్రీకాకుళం	579